10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు



## సాయంత్రం వేళ పాఠశాల
# బస్సుల టైమింగ్ మార్చండి

### మల్లాపురం గొల్లపల్లె వెళ్లే
### విద్యార్థిని విద్యార్థుల విన్నపం

**బేస్తవారిపేట, పెన్ పవర్ నవంబర్ 8**

గ్రామీణ ప్రాంతాల నుండి బేస్తవారిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఆర్టీసీ బస్సు సమయపాలన పాటించకపోవడంతో ఫీవర్ ఇబ్బందులకు గురవుతున్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపో అధికారులు కంభం ఆర్టీసీ కంట్రోల్ పాయింట్ నుండి ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఉదయం సాయంత్రం వేళల్లో గొల్లపల్లి, మల్లాపురం రెండు పాఠశాల బస్సులను ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో బస్సులు రెండు విద్యార్థిని విద్యార్థులకు సమయపాలన కరెక్ట్ గా ఉన్నప్పటికీ, సాయంత్రం వేళల్లో బస్సులు సమయానికి రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు సాయంత్రం ఐదు గంటలలోపు వదిలిపెడతారు. అప్పటినుండి 150 మంది విద్యార్థిని విద్యార్థులు బస్సు వచ్చే అంతవరకు బస్టాండ్ లో దాదాపు గంటన్నర పాటు నిరీక్షణ ఉందని విద్యార్థిని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బేస్తవారిపేటలో ప్రయాణికులు నిల్చునేందుకు బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో తాము షాపులో ముందు నిరీక్షించాల్సి వస్తుందన్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు కనిగిరి డిపో బస్సు ఉన్నప్పటికీ ఆ బస్సులో విద్యార్థినీ విద్యార్థులు ఎవరిని అందులో అనుమతించడం లేదు. సాయంత్రం వేళ గిద్దలూరు డిపో అధికారులు ఏర్పాటు చేసినట్లు గొల్లపల్లి, మల్లాపురం బస్సులను సాయంత్రం ఐదున్నర గంటలలోపు ఏర్పాటు చేసి విద్యార్థినీ, విద్యార్థుల ఇబ్బందులను తీర్చాలని వారు కోరుతున్నారు.

## గ్యాస్ వినియోగదారులకు ఇళ్ల వద్దనే
# ఈ కేవైసీ చేయాలి

ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వినియోగదారులకు నిర్ణీత సమయంలో గ్యాస్ సిలిండర్ అందజేయాలి.
ఆధార్ అనుసంధానం చేసుకోని వినియోగదారులు సచివాలయాలకు వెళ్లి అనుసంధానం అనుసంధానం చేసుకోవాలి.
పైపులకు అదనంగా డబ్బులు వసూలు చేయరాదు.
గ్యాస్ వినియోగదారులకు నిబంధనలు మేరకు మెరుగైన సౌకర్యాలు అందించాలి.
కొమరోలు లోని ఎలీషా ఇండేన్ గ్యాస్ షో రూమ్ వు సందర్శించిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి.

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 8**

గ్యాస్ వినియోగదారులకు ఈకేవైసీని వారి ఇంటి వద్దనే నమోదు చేయాలని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి ఎలీషా ఇండేన్ షోరూం నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం తాసిల్దార్ భాగ్యలక్ష్మి కొమరోలు లోని ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన గల ఎలీషా ఇండేన్ గ్యాస్ షో రూమ్ ను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆ సందర్భంగా గ్యాస్ వినియోగదారులకు అందిస్తున్న సేవలను తెలుసుకొని సంతృప్తి చేశారు. ప్రభుత్వం నిబంధనల మేరకు వినియోగదారులకు గ్యాస్ కనెక్షన్లు ,సిలిండర్లను అందిస్తున్నట్లుగా గ్యాస్ ఏజెన్సీ ఆథరైజ్ డీలర్ సంధ్యాప్రియ తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి వివరించారు. ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సిలిండర్ తో పాటు డిజిటల్ డిజిటల్ రసీదు కూడా అందజేస్తున్నామని, వినియోగదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు 848 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ను వారి ఇంటి వద్దకు చేరుస్తున్నట్లుగా ఆమె చెప్పారు. గోడౌన్ వద్ద నుంచి పొందే వినియోగదారులకు 820 రూపాయలకే సిలిండర్లు అందిస్తున్నట్లుగా ఆమె చెప్పారు. కొత్త కనెక్షన్ కోసం దరఖాస్తుదారులు 2,200 రూపాయలు డిపాజిట్ గాను ,250 రూపాయలు పైపుల కొరకు అందజేయాలన్నారు. ఆ తరువాత కాలం చెల్లిన పైపుల స్థానంలో అవసరమైన వినియోగదారులకు ఉచితంగా



పైపులు అందజేస్తున్నామని అని చెప్పారు. ప్రతి వినియోగదారుడు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని, సదరు ఈకేవైసీ ఉచితంగా చేస్తున్నామని ఆమె వివరించారు. పట్టణ వినియోగదారులకు ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న 24 గంటల్లోపు సిలిండర్లు డోర్ డెలివరీ ఇస్తున్నామని ,గ్రామీణ వినియోగదారులకు 48 గంటల లోపు సిలిండర్లు డోర్ డెలివరీ చేస్తున్నట్లుగా ఆమె తాసిల్దార్ కు వివరించారు .తమ ఎలీషా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఇప్పటివరకు 446 ఉజ్వల కనెక్షన్లు, మరో 44 జనరల్ కనుకనెక్షన్లు ఉన్నాయని ఆమె తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి వివరించారు. గ్యాస్ ఏజెన్సీ ద్వారా వినియోగదారులకు అందుతున్న మెరుగైన సేవలు పై తాసిల్దార్ సంతృప్తి వ్యక్తం చేసి ఏజెన్సీ ఆథరైజ్డ్ డీలర్ సంధ్యా ప్రియను సిబ్బందిని అభినందించారు.



# రేషన్ కావాలంటే రోజుల తరబడి పడిగాపులు తప్పదు!

### రెండు షాపులకు ఒకటే బయోమెట్రిక్ ?
### కందిపప్పు దొరికితే అదృష్టమే!
### –ఇంకా ఎన్నాళ్లీ కష్టాలు...

**పలమనేరు నవంబరు 08,(పెన్ పవర్)**

నియోజకవర్గము లోని అన్ని గ్రామాల్లో ప్రతి రెండు రేషన్ షాపులకు ఒకటే బయోమెట్రిక్ పరికరం ఉండడంతో పేదప్రజలు రేషన్ తీసుకోవాలంటే రోజుల తరబడి వేచి ఉండాలసిన పరిస్థితి నెలకొంది. కారణ మేమంటే ఒక బియోమెట్రిక్ పనిచేయడానికి పరికరానికి ఒక వ్యక్తికే అన్ని అనుమతులు ఉండేలా గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దీని వలన రేషన్ పంపిణీలో ఎన్నో సమస్యలను రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్నారు. ఇలా గంగవరం షాపు నెంబర్ 2 నందు ఉదయం 6గంటల నుండే జనాలతో రద్దీగా ఉన్నది. కారణం ఏమనగా ఒక బయోమెట్రిక్ డివైస్ రెండు షాపులకు ఒకటే ఉన్నందువలన 1షాపు దగ్గర మూడు రోజులు 2వ షాపు దగ్గర మూడు రోజులు బియ్యం వేస్తామని డీలర్లు ప్రజలకి చెప్పడం వలన ఇబ్బందికరంగా మారింది.కావున ఈ విషయాన్ని గుర్తించి ఒక్కోషాపుకి ఒక డివైస్ ఇవ్వవలసిందిగా ప్రజలు అధికారులను కోరుతున్నాను.

**కందిపప్పు దొరికితే అదృష్టమే...:** అంతే కాకుండా సబ్సిడీ ధరపై ప్రభుత్వం అం దించే కందిపప్పు కిలో 67రూపాయల కు అందించాలి. బయట మార్కెట్ నందు కిలో 180 రూపాయల దాకా ఉండడంతో కందిపప్పు కోసం జనాలు ఎగబడుతున్నా ఆశించిన మేరకు ప్రభుత్వం డీలర్లకు ఇవ్వడం లేదని డీలర్లు చెబుతున్నారు. ఇందులో ప్రభుత్వం ప్రచారం చేసినంతగా ప్రజలకు కందిపప్పు ఇవ్వకపోవడంతో ప్రజల నుండీ నిరసన వ్యక్తం అవుతోంది.

**అధిక ధరకు కందిపప్పు అమ్మకాలు**

కందిపప్పు డిమాండును అదునుగా చూసుకొన్న కొంతమంది డీలర్లు కిలో 67రూపాయలు అమ్మవలసి ఉండగా దానిని దాదాపు 80 నుండి 90రూపాయల వరకూ అమ్ముతున్నట్లు తెలిసింది. కావున ఇలా అమ్ముతున్న డీలర్లను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చిమిడితిపాడు ఎలికేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

### సీపీఎం ప్రజా పోరు డిమాండ్.

**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 08**

ప్రజా పోరు సీపీఎం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఈరోజు గుడ్లూరు మండలం చిమిడితిపాడు గ్రామం వెళ్లడం జరిగింది. ఏలికేరు వాగు వర్షాకాలంలో, విపరీతంగా నీరు పొంగి ప్రవహించడం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రజల సౌకర్యార్థం, ఎలికేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం పార్టీ ప్రజా పోరు యాత్ర బృందం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గుడ్లూరు ఏరియా కమిటీ నాయకులు వర్ధినేని సిద్దయ్య మాట్లాడుతూ, ఈ ఎలికేరు వాగు వల్ల నాగేశ్వరరావు, లక్ష్మమ్మ, రత్తమ్మ అనే ముగ్గురుని ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, ఈ ఈ వాగువల్ల, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పాలకులు ఎంతమంది మారినా దీనిని పట్టించుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సమస్యపై



నవంబర్ 14 తేదీన తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుంది అని, గ్రామం నుండి ఎక్కువ సంఖ్యలో ధర్నాకి తరలి రావలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగినదన్నారు. అలానే 928 సర్వే నెంబర్లు, ఎస్సీలు, ఎస్టీలు గుడిసెల నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారని వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, దామా కృష్ణయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, ఐద్వా నాయకులు సుంకర విజయలక్ష్మి, వర్దినేని రమాదేవి, కొప్పోలు నారాయణ, గుత్తి స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాలు శాశ్వతం కాదు..
# అధికారులు ప్రజలకు న్యాయం చేయండి



### బడేవారిపాలెం ఉపాధి హామీ లో అక్రమాల వెనుక ఉన్న ఆ ఘనుడు ఎవరో చెప్పాలి
### అధికారులు తీరు మార్చుకోకపోతే ఆధారాలతో సహా బయటపెడతాం.
### ప్రజలకు న్యాయం జరగాలి
### పారిశుద్ధ్యంపై చర్యలు చేపట్టండి..
### ఎంపీపీ పొనుగోటి మౌనిక

**వలేటివారిపాలెం పెన్ పవర్ నవంబర్ 8**

రాజకీయాలు శాశ్వతం కాదు .. రాజకీయ నాయకులు వస్తుంటారు పోతుంటారు. అధికారులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా న్యాయం చేయాలని పార్టీలతో సంబంధం లేకుండా సమానంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జెడ్పీటీసీ ఇంటూరి భారతి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ఇంటూరి భారతి మాట్లాడుతూ రాజకీయాలు శాశ్వతం కాదని నాయకులు వస్తుంటారు. పోతుంటారు . అధికారులు ప్రజలకు న్యాయంగా పని చేయాలన్నారు. బడేవారి పాలెం గ్రామంలో ఉపాధిలో జరుగుతున్న అవినీతి అక్రమాల వెనుక ఘనుడు ఎవరో అధికారులు చెప్పాలని ఏపీఓను ఆమె సమావేశంలో నిలదీశారు. బడేవారిపాలెం గ్రామంలో గత 18వారాలుగా కూలీలు డిమాండ్ పెట్టమని అడుగుతున్నప్పటికీ పెట్టకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు . మీ వెనక ఉండి నడిపిస్తున్న ఆ ఘనుడు ఎవరో చెప్పాలన్నారు . ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోని ప్రజలకు న్యాయం చేయకపోతే అందరి సమక్షంలో అక్రమాలను బయట పెడతానని అమె తెలిపారు.

గ్రామాల్లో పారిశుధ్యం పై చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు వెలిగించి రాత్రి వేళల్లో ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామాల్లో దోమల నివారణకు బ్లీచింగ్ చల్లించి ఫాగింగ్ చేయించాలన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలన్నారు. స్థానిక వలేటివారిపాలెం రెండో వార్డులో వాటర్ రావడం లేదని పిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు.ప్రజా ప్రతినిధులు సమస్యలు సమస్యల గురించి అడుగుతారేమో అన్న భయంతో కొంత మంది అధికారులు మండల సమావేశానికి రావడం లేదని సమావేశానికి రాని అధికారులకు నోటీసు ఇవ్వాలని ఎంపీపీ పొనుగోటి మౌనిక అన్నారు. ఎప్పుడు గత సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలే మళ్లీమళ్లీ ఎందుకు వస్తున్నాయని అధికారులు పనిచేయకుండా రాజకీయ నాయకులు వత్తాసు పలకడం సమంజసం కాదన్నారు. అధికారులు ప్రజలకు అండగాలు ఉండాలనే తప్ప రాజకీయ నాయకులకు కాదని ముందు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర, యానాది, స్వర్ణ నరసింహ, సర్పంచ్ లు అనుమోలు అమరేశ్వరి, దేగా వెంకటేశ్వర్లు, నవులూరి రాజా రమేష్, ఎంఈఓ రవికుమార్, ఏఓ హేమంత్ భరత్ కుమార్, ఏపీఓ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శని ,ఆదివారాలలో ఓటర్ల సవరణపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు

*41 పోలీస్ స్టేషన్లో దరఖాస్తు స్వీకరణ.*

*ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో పోలింగ్ స్టేషన్లు.*

*కొత్త ఓట్లు చేర్పులు మార్పులు ఇంటి నెంబర్లు మార్పులు పాత ఫోటోల స్థానంలో కొత్త ఫోటోలు బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు స్థానంలో కలర్ ఫోటోలు చనిపోయిన వారి పేర్లు తొలగింపు తదితర వాటిపై దరఖాస్తు స్వీకరణ.*

*ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటర్ లిస్టులో పరిశీలించుకుని మార్పులు చేర్పులు చేసుకోవాలి*

*కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి.*

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 8**



కొమరోలు మండలం లోని 41 పోలింగ్ స్టేషన్లో ఈనెల 9 10 తేదీలలో ఓటర్ల సవరణ పై తొలివిడత స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లుగా కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్య లక్ష్మి తెలిపారు. పోలింగ్ స్టేషన్లో శని, ఆదివారాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బిఎల్ఓ లు విధులు నిర్వహిస్తారని ఆమె చెప్పారు. కావున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటర్ల జాబితాను సరిచూసుకొని చేర్పులు, మార్పులు సవరణల కై దరఖాస్తులు అందజేయాలని ఆమె కోరారు. ఇంటి నెంబర్లు మార్పు ,అస్పష్టంగా ఉన్న పాత ఫోటోలు స్థానంలో కొత్త ఫోటోలు ఏర్పాటు, బ్లాక్ అండ్ వైట్ ఫోటోలను తొలగించి కలర్ ఫోటోలు ఏర్పాటు తదితర వాటికి ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని, అలాగే 18 సంవత్సరాలు వయసు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు .ఈ సదవకాశాన్ని మండలంలోని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## హోరా హోరీగా ముగిసిన కబడి ఫైనల్ పోటీలు



**కావలి పెన్ పవర్ నవంబర్ 8**

కావలి పట్టణంలోని మద్దురుపాడు వద్ద ఉన్న డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులు జరిగిన అంతర్ జిల్లా స్థాయి అండర్ 19 కబడి పోటీలలో మూడవ రోజు అయిన శుక్రవారం నాడు ఫైనల్ పోటీలలో వెస్ట్ గోదావరి మరియు శ్రీకాకుళం జట్ల మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో విజేతగా వెస్ట్ గోదావరి గెలిచింది. మొత్తం13 జిల్లాల జట్లు మూడు రోజులపాటు ఆడగా ఫైనల్ లో రెండు జిల్లాల మధ్య పోటీ నెలకొంది ఫైనల్ విజేతగా ఈస్ట్ గోదావరి జిల్లా నుంచి విజయ కేతనం ఎగరేశారు. ఈ పోటీలలో మొదటి విజేతగా ఈస్ట్ గోదావరి, రెండో విజేతగా శ్రీకాకుళం, మూడవ విజేతగా నెల్లూరు జెట్లు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవి రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.రమేష్ బాబు, మరియు డి.వి.ఈ.వో మధు బాబు, ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, స్టేట్ కబడ్డీ అబ్జర్వ్, గంగాధర్, నెల్లూరు జిల్లాఅండర్ 19ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శిరీష్, డిఎస్డి ఓ రాజు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,వై. సత్యనారాయణ, జడ్పీహెచ్ఎస్ స్కూల్ చిరంజీవి పిడి, డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్, దాసరి శివసాగర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బదులుగా ప్రత్యమ్న పంటలు సాగు చెయ్యాలి



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 8**

పొగాకు పంటకు బదులుగా ప్రత్యమ్నంగా మినుము,బొబ్బర, ఉలవ,జొన్న, కంది పంటలను సాగు చెయ్యాలని మండల వ్యవసాయ అధికారి ప్రసన్నరంగ లక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని రేగడపల్లి గ్రామంలోని రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ...గత రెండు సంవత్సరాలుగా పొగాకు ధరలు ఎక్కువగా ఉండడంతో రైతులు మక్కువ చూపి పొగాకు పంటను సాగు చేస్తున్నారని ఇతర దేశాలకు ఎగుమతులు ఆగిపోతే రైతులు ఆర్ధికంగా నష్టపోతారని ప్రత్యమ్న పంటలు తక్కువ పెట్టుబడితో సాగు చేసుకోవచ్చని ఈ సమావేశం ద్వారా రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిఎ రమేష్,ఏఈఓ విక్రమ్,ఎంపిఈఓ రామాంజనేయులు మరియు రైతులు పాల్గొన్నారు.

# గుడ్లూరులో ప్రారంభమైన సీపీఎం ప్రజా పోరుయాత్ర

**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 08:**





కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నవంబరు 8 నుండి 14 వరకు సీపీఎం ప్రజా పోరు ఇచ్చిన పిలుపుమేరకు గుడ్లూరులో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింట ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. గుడ్లూరులోని ఎమ్మెస్సార్ గిరిజన కాలనీలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, మా పిల్లలు చదువుకోవడానికి ప్రాథమిక పాఠశాల కావాలని, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, గత నెల రోజుల నుండి మంచినీళ్లు రావడం లేదని సీపీఎం ప్రజా పోరు సభ్యులకు విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనకు ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేశారన్నారు. ఆ వాగ్దానాల అమలకు పూనుకోవడం లేదని ఆయన అన్నారు. ఉచితంగా పేదలకు కరెంటు ఇచ్చి తక్కువ ధరకే అందజేస్తామని చెప్పారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి 6000 కోట్లు రెండవసారి 11 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారంవేసి ట్రూ ఆఫ్ చార్జీలు వసూలు చేయడం దారుణమని అన్నారు. ధరలు విపరీతంగా పెరిగాయని, మద్యం ప్రజల మధ్య అమ్ముతూ ఉన్నారని, ఇసుక దందా ఎక్కువైపోయిందని ఆయన ధ్వజమెత్తారు. కరెంటు చార్జీలు పెంచకుండా ప్రజలకు అందించాలని, సరుకుల ధరలు తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గుడ్లూరు ఏరియా కమిటీ నాయకులు జి.స్టాలిన్, సుంకర విజయలక్ష్మి, సిపిఎం నాయకులు దామా కృష్ణయ్య, ప్రజానాట్యమండలి నాయకులు, పాలకుర్తి నాగేశ్వరరావు, కొప్పోలు నారాయణ, రాపూరి మాల్యాద్రి, సిపిఎం ఏరియా నాయకులు వర్ధినేని కృష్ణయ్య, వర్ధి నేని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో ప్రజా సమస్యలపై ప్రజా బేరి కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య




**కావలి పెన్ పవర్ నవంబర్ 8**

సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కావలి పట్టణంలోని 22వ వార్డులో ప్రజా సమస్యలపై ప్రజా బేరి కార్యక్రమాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణను ఆపాలని ముఖ్యంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని అందులో ఉద్యోగుల తొలగింపు ఆపాలని రామాయపట్నం పోర్టు పనులు త్వరగా పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ ని వెంటనే పునర్దించాలని ట్రూ అప్ కరెంటు చార్జీలు పెరుగుదల ప్రభుత్వమే భరించాలని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నిటిని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా అనేక సమస్యలను పట్టణ ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణ మోహన్, బి.కృష్ణయ్య నాయకులు సీపీఎం సీనియర్ నాయకులు పసుపులేటి తిరుపాలు, నాయకులు వి.బాబురావు తో పాటు స్థానిక కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులకు శిక్షణ

**బాపట్ల, నవంబరు 08,(పెన్ పవర్)**



బాపట్ల ,చీరాల వ్యవసాయ సబ్ డివిజన్ పరిధి లోని 8 మండలాలు సంబంధించిన మండల వ్యవసాయాధికారులు, గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బందికి అర్ కే వి వై రాఫ్టార్ 2024-25 వారి సౌజన్యంతో జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం బాపట్ల వారి అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. బాపట్ల రైస్ మిల్లర్ అసోసియేషన్ సమావేశం హాల్లో వ్యవసాయానికి సంబంధించి అన్ని విషయాలపై సామర్థ్యం పెంపుదల గురించి , వివిధ పంటలలో మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు గురించి జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం బాపట్ల వారి అధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శిక్షణ సమన్వయ కర్త ఎం.విజయ నిర్మల అధ్యక్షతన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందికి వ్యవసాయానికి సంబంధించి అన్ని పథకాలను వివరించటమే కాక,పని చేయుటలో వహించవలసిన శ్రద్ధ ,జాగ్రత్తలు వివరించారు. బాపట్ల ఉప్పు నీటి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ మధువాని మాట్లాడుతూ అధికంగా రసాయన ఎరువులు పైరుకు వేయడం వలన భూసారం కోల్పోతుంది అన్నారు.కావున భూమి సారం పరీక్షలు చేయించి వాటి ఫలితాలు ఆధారంగా సిఫారసు మేరకు ఎరువులు వినియోగించాలని తెలిపారు.వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శస్త్ర వేత్త డాక్టర్ కామాక్షి మాట్లాడుతూ వరి పంటలో వచ్చే పురుగులు,తెగుళ్ళు గురించి తెలిపారు.ఏరువాక కేంద్రం డాక్టర్ ఉషా మాట్లాడుతూ పైరు పడి పోకుండా తక్కువ నేల పరిమితి గల వరి రకాలైన బిపిటి,2841, బీపీటి 7558 రకాల , రబీ లో వేసుకోదగిన అపరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల చీరాల సబ్ డివిజన్ లో పరిధిలోని ఏ డీ ఏ లు వ్యవసాయ అధికారులు,ప్రాంత స్థాయి రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు భూసార స్వభావాన్ని బట్టి ఎరువులు వినియోగించాలి



**బేస్తవారిపేట, పెన్ పవర్ నవంబర్ 8:**

బేస్తవారిపేట మండలంలోని పెద ఓబినేనిపల్లి మరియు సలకలవీడు గ్రామాలలో శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్కే బీ వై రాఫర్ పథకము 2024-25 క్రింద రైతులకు వ్యవసాయ, ఉద్యాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు మరియు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి జెడ్ మెర్సీ వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, ఈ పంట ప్రాముఖ్యత, ఇన్సూరెన్స్ గురించి వివరించారు. పొగాకు బదులుగా కంది, మినుము మరియు శనగ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.డిఆర్ సి వ్యవసాయ అధికారి వివి శేషమ్మ మాట్లాడుతూ రైతులు నేల స్వభావం, భూసార పరీక్షా ఫలితాల కార్డు గురించి వివరించి నేల స్వభావం కాపాడడానికి తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు, భూసార ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం గురించి,వరి, శనగ, మినుము, మిరప, పొగాకు మొదలగు పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించిన శిక్షణా కరదీపికను రైతులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో విఎఎ లు శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టండి

### వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్

**పెన్ పవర్, కంభం నవంబర్ 8:**



పొగాకు సాగు చేస్తున్న రైతులు ఇతర పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ తెలిపారు శుక్రవారం. అర్ధవీడు మండలంలోని బసిరెడ్డి పల్లి, పోతురజుటూరు గ్రామల లో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ పొగాకు పంట సాగు చేయడం వల్ల ఒక ఉత్పత్తుల వల్ల మనుషుల ఆరోగ్యంపై దుష్ప్రభావాలు ఉంటాయని. పొగాకు విస్తీర్ణం అత్యధికంగా పెరగడం ధరలు పడిపోయి రైతులకు నష్టాలు వచ్చే అవకాశం ఉంది అన్నారు. ఉంది కావున రైతులు పొగాకు పంటకు బదులుగా శనగ ,మినుము, కంది పంటలు లేదా చిరుధాన్య పంటలు సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి పొందే అవకాశం ఉంది అన్నారు. రబీ పంటల భీమా గురించి తెలియజేశారు. ఉద్యాన విస్తరణ అధికారి శేష గిరి డ్రిప్,స్పింక్లర్ సిస్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిటిడి బోర్డు మెంబర్ కోటేశ్వర రావుకు స్వాగతం పలికిన కన్నాలి ప్రతాప్‌రెడ్డి



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, నవంబర్ 08**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ కోటేశ్వరరావుకు టిడిపి నాయకులు కన్నాలి ప్రతాప్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ కోటేశ్వరరావు శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేశారు. వీరికి ఆలయం వద్ద కన్నాలి ప్రతాప్ రెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి దగ్గర ఉండి దర్శన ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం ముక్కంటి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కోటేశ్వరబాబును సత్కరించిన టిడిపి యువనేతలు



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, నవంబర్ 08**

శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ వై. కోటేశ్వ బాబును టిడిపి యువ నేతలు ఘనంగా సత్కరించారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళనాడు నుండి కోటేశ్వరబాబు ఇటీవల గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, అలాగే శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ వై. కోటేశ్వ బాబు ను టిడిపి యువ నేతలు కన్నావరం హరిబాబు, వంకాయల సిద్దులయ్య సత్కరించి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందించారు.

## ఎమ్.వి.ఆర్.డిగ్రీకళాశాలలో క్యాంపస్ సెలెక్షన్స్ నందు 163మంది ఎంపిక



**పలమనేరు నవంబరు 08,(పెన్ పవర్):**

గంగవరం మండల కేంద్రం నందున్న ఎమ్.వి.ఆర్.డిగ్రీకళాశాలలో నిర్వహించిన రెండవరోజు జాబ్ మేళాలో క్యాంపస్ సెలెక్షన్ నందు 163మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ ఎమ్.వి.ఆర్.రెడ్డి తెలిపారు.శుక్రవారం జరిగిన ఈ సెలెక్షన్లో వశిష్ఠ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ నందు 18మంది,కెరీర్ 365 కంపెనీ నందు 29మంది,క్యూస్ కంపెనీ నందు 15మంది,ఇన్ఫోవ్ టెక్నాలజీస్ నందు 20మంది ,హెచ్డిఎఫ్సి నందు 21మంది, ముతూట్ ఫైనాన్స్ కంపెనీ నందు 8మంది,ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ నందు 7మంది మరియు 7హిల్స్ ఎంటర్ ప్రైజెస్ నందు 45మంది ఎంపికయ్యారు. ఇందులో ఎంపికపైన విద్యార్థులను చైర్మన్ తో బాటు ప్రిన్సిపాల్ లక్ష్మీసుధా ప్రత్యేకంగా అభినందించారు.

# శాంతి భద్రతలు నేర నియంత్రణకై పోలీస్ తనిఖీలు







**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 8**

జిల్లాలో నేరాలు శాంతిభద్రతలను నియంత్రించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ త్రిబుల్ రైడింగ్ హై స్పీడ్ హెల్మెట్ ధరించటం ట్రాఫిక్ రూల్స్ పాటించటం మత్తు పదార్థాల అక్రమ రవాణా,లాంటి అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు నిత్యం తనిఖీలు చేపడుతున్నారు.ప్రజలు సహకరించాలని శాంతిభద్రతలు నేరాలు నియంత్రణ ప్రజల రక్షణ కొరకు తనిఖీలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణను లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ చెయ్యటం లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు,రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా సంచరించే, నిరంతరం రద్దీగా ఉండే ప్రదేశాలలో 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమై శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలు గురించి అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అయ్యేలా, ప్రజల్లో పోలీసు వ్యవస్థ మీద నమ్మకం మరింత పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్నారు.ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్,సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్ తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎం.వి చట్టంప్రకారం చర్యలు తీసుకున్నారు.ప్రజలకు ట్రాఫిక్ రూల్స్, మద్యం సేవించి వాహనం నడపడం,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి అతిక్రమణలపై అప్రమత్తం చేస్తూ, వాటి వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలు,అక్రమ మద్యం,గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణా జరగకుండా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు పొందే లాగా నైపుణ్య గణాన చేపట్టాలి

**మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 08**

ఆంద్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన త్వరలో చిలకలూరిపేట లో మొదలు కాబోతున్నది. దానికి సంబంధించి అన్ని జిల్లాల వ్యాప్తంగా ట్రైనింగ్ లు కూడా పూర్తి కావచ్చినది. అందులో భాగంగా చిలకలూరిపేట పట్టణం లోని వార్డు కార్యదర్శులకు స్థానిక మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు ట్రైనింగ్ నిర్వహించారు. ఈ ట్రైనింగ్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు , డి ఎస్ డి ఓ పల్నాడు జిల్లా తమ్మాజీ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఎపి ఎస్ ఎస్ డి సీ మండల కోఆర్డినేటర్ సురేష్ మాస్టర్ ట్రైనర్ అమిత్ మరియు రామ చంద్ర రావు చిలకలూరిపేట లోని వార్డు కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ సర్వేని జాగ్రత్త గా నిర్వహించి నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు పొందే లాగా పకడ్బందీగా నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.డి ఎస్ డి ఓ తమ్మాజి రావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అన్ని పనుల్లోనూ ఎంతో నిబద్ధత గా పని చేస్తున్నారు అని ఈ సర్వే కూడా బాగా చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చెరువులు కాలవల ఆధునీకరణపై సమీక్ష





**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 8**

జిల్లాలో చెరువులు కాలువలు ఆధునీక రణపై శుక్రవారం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో చేపట్టిన చెరు వులు, కాలువల ఆధునీకరణ పనులను సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాల న్నారు. మండలాల వారిగా మేజర్,మైనర్ ఇరిగేషన్ చెరువులు, ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు ఎస్టిమేషన్స్ ను తయారు చేయాలని,జిల్లాలో చేపట్టిన చెరువులు కాలువల ఆధునీకరణ పనులను సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో త్వరలో చేపట్టనున్న సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ముందస్తుచర్యలు జాగ్రత్తగా చేపట్టాలన్నారుఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ వరలక్ష్మి,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కంది మళ్ళ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను ప్రారంభించిన ప్రత్తిపాటి, ఎంపి లావు

**వైద్య సేవలకు ఇక గుంటూరుకు వెళ్ళనవసరం లేకుండా నియోజకవర్గంలోనే విస్తరిస్తున్న స్పెషాలిటీ వైద్య సేవలు**

**కందిమళ్ల స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన సందర్భంగా వ్యాఖ్యానించిన ప్రత్తిపాటి**








**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 08:**

గతంలో మెరుగైన వైద్యం కోసం గుంటూరు, విజయవాడ, హైదారాబాద్‌ల వైపు ప్రజలు చూసే పరిస్థితి ఇటీవల కాలంలో తగ్గిపోయిందని, అన్ని సదుపాయాలతో కూడిన, మె రుగైన వైద్య సేవలు చిలకలూరి పేటలోనే ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. కందిమళ్ల హాస్పిటల్స్ ప్రారంభోత్సవ సంద ర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మట్లా డుతూ, నాణ్యతతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో ఇక్కడ ఇంత అధునాతన సౌకర్యా లతో ఆసుపత్రిని నిర్మించిన డాక్టర్ కందిమళ్ళ వాసుదేవ అంకమ్మ చౌదరిని అభినందించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ మరియు పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రఫాని తదిత రులు పలు విభాగాలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.

## బేటి బచావో.. బేటా పడావో పై అవగాహన కార్యక్రమం





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 08:**

స్థానిక పురపాలక సంఘము కార్యాలయ ఆవరణ లో ఉన్న మైలా వరపు గుండయ్య కౌన్సిల్ సమావేశ మందిరంలో చిలకలూరిపేట మున్సిపాలిటీకి సంబంధించిన 29 - సచివాలయములలో ఎంఎస్ కేలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఆర్వో లు ఏ,ఎన్,ఎం,లకు ఆడపిల్లల రక్షణ, బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ చట్టం 2006 పోక్స్ చట్టం 2012 మొదలగు అంశాలపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబు' మాట్లాడుతూ ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్లు ఆయాలు బాల్య వివాహాలపై దృష్టి సారించాలన్నారు. బాల్య వివాహాలు ఎవరైనా చేయాలనుకున్న. సమాచారం తెలుసుకొని మరి అరికట్టాలన్నారు. బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలన్నారు. చైల్డ్ యాక్ట్ జీవో 31 అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. వీటిని నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని. కమిటీల ద్వారా చైల్డ్ బాల్య వివాహాలు నిర్మూలంచ వచ్చు అన్నారు. వీటికోసం కరపత్రాలు కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లా ఐసిపిడి కు సంబందించిన ప్రొటక్షన్ ఆఫీసర్ ప్రశాంత్ , వన్ స్టాఫ్ సెంటర్ నుండి లాయరు వాణిశ్రీ'. చట్టాలు గురించి వివరించినారు. సిడిపిఓ 'శాంత కుమారి' మాట్లాడుతూ బాలికల చదువులకు ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవటానికి వారికి అవగాహన కల్పించాలని కోరారు, బాల్యవివాహల గురించి వాటిని ఎలా అరికట్టాలో వివరించారు. ఈ కార్యక్రమానికి సూపరు వైజర్లు జివిజయకుమారి, ఎన్ హనుమాయమ్మ మరియు సచివాలయం విఆర్వో, ఏ ఎన్ ఎం,సచివాలయం సెక్రటరీలు,ఎం ఎస్ కే, లకు మరియు అంగన్ వాడి కార్యకర్తలు పాల్గోన్నారు.

# గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రత్తిపాటి, లావు, ఐఏఎస్ కృష్ణ తేజ







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 08**

రూరల్ మండలం పరిధిలోని బొప్పూడి, మద్దిరాల, లింగంగుంట్ల గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీషనర్ మైలవరపు కృష్ణ తేజ , పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఆకస్మిక తనిఖీ చేశారు. బొప్పూడి గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్లను పరిశీలించారు.అనంతరం గ్రామా సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది విధులు,వారి పై పూర్తి స్థాయి అజమాయిషీ స్థానిక అధికారులకు లేకపోవడం వల్ల సదరు వ్యవస్థలో జరుగుతున్న లోటుపాట్లను కమీషనర్ కృష్ణ తేజ దృష్టికి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తీసుకురావడం జరిగింది.మద్దిరాల గ్రామంలో వున్న జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయంలో మొక్కలు నాటడం జరిగింది.అనంతరం గ్రామంలో హార్టికల్చర్ అధికారులతో మాట్లాడుతూ,గ్రామాలలో తోటల పెంపకానికి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలను రైతులకు వివరించి,వారిని ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.లింగంగుంట్ల గ్రామంలో మంచి నీటి చెరువును పరిశీలించి,గ్రామంలో ప్రజలసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగా అనేక సదుపాయాలను రైతులకు కల్పిస్తుంది అని తెలిపారు.రైతులు హార్టికల్చర్ సాగు ద్వారా వచ్చే సబ్సిడీని ఉపయోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని తెలిపారు. కమీషనర్ కృష్ణ తేజ మాట్లాడుతూ,శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట అభివృద్ధి వేగంగా అడుగులు వేస్తుందన్నారు. ఈ సం దర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చిలకలూరిపేట ఆణి ముత్యం మైలవరపు కృష్ణతేజ అని కేంద్ర, రాష్ట్ర విభాగాలలో ఏ పద విలో ఉన్నప్పటికీ ఆ పదవికి వన్నతెచ్చేలా వారు పని చేస్తారని తెలిపారు.రాష్ట్ర పంచాయితీ రాజ్ %ఇ% గ్రామీణాభివృద్ధి కమిషనర్ గా వారు ఈ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించాలని ప్రత్తిపాటి పుల్లా రావు తెలిపారు.చిలకలూరిపేట అభివృద్ధి లో కృష్ణతేజ అవసరం చాలా ఉన్నదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంఎల్ఏ చదలవాడ అరవింద బాబు, జనసేనా కన్వీనర్ తోట రాజా రమేష్, డ్వామా పీడీ, ఎంపీడీవో లు, టీడీపీ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆహారంలో తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి

**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 8**

విద్యార్థుల ఆహార విషయంలో ఎటువంటి తప్పులు జరిగిన, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి హెచ్చరించారు ప్రకాశం జిల్లాలో పర్యటన సందర్భంగా శుక్రవారం నాడు ఆయన పొదిలిలో పర్యటించారు అలాగే రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి పొదిలిలోని వివిధ కార్యాలయాలను సందర్శించారు పట్టణ శివారులోని మార్కాపురం అడ్డరోడ్డు ప్రాంతంలో గల సివిల్ సప్లై గోడౌను ను ఆయన ఆకస్మికంగా తనిఖీ జరిపారు అలాగే అక్కడి అధికారులను మాట్లాడి పౌర సరఫరాల విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కు ఆహారం అందించే విషయంలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు ఇటీవల కాలంలో విద్యార్థుల ఆహార విషయంలో అవకతవక లు జరిగినట్లు, పురుగులు ఉన్న నాసిరకం రేషన్ బియ్యాన్ని వండి విద్యార్థులకు ఆహారంగా పెట్టడం వల్ల, విద్యార్థులు అనారోగ్యం పాలయ్యారనే విషయంపై తనకు ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు



విద్యార్థులకు నాసిరకం ఆహార పదార్థాలు అందిస్తే, తనకు వెంటనే ఫిర్యాదు చేయాలని విజయ ప్రతాపరెడ్డి సూచించారు అంగన్వాడీ



కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాల సంరక్షకులు ఆహార విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు ఆయన పొదిలికి విచ్చేసిన సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరావు శాలువా, పూలదండతో సత్కరించి సాదర స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

# పొదిలి మానవత స్వచ్ఛంద సంస్థ సేవలు భేష్

### రామచంద్రారెడ్డి మెచ్చుకోలు



**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 8**

పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సమాజాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు ఎంతైనా ప్రశంసనీయమని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి అన్నారు శుక్రవారం నాడు ఆయన పొదిలికి విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులతో మాట్లాడి వారి సేవా కార్యక్రమాలను పరిశీలించారు ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సంస్థ పొదిలి శాఖ సేవలు రాష్ట్రంలోనే ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని కొనియాడారు సమాజాభివృద్ధి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి శాఖ తమ సేవలను కొనసాగించాలని రామచంద్ర రెడ్డి ఆకాంక్షించారు అలాగే మానవత స్వచ్ఛంద సంస్థ పొదిలి శాఖ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో పొదిలి మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు నాగేశ్వరరావు, ఎల్లమందరెడ్డి, పార్థసారథి, బీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు దుకాణాల పై సహాయ

### వ్యవసాయ సంచాలకులు ఆకస్మిక తనిఖీ



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 8**

గిద్దలూరు మండలం లోని పలు ఎరువులు దుకాణాల పై సహాయ వ్యవసాయ సంచాలకులు, డి. బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి, గిద్దలూరు వై.విజయ భాస్కర్ రెడ్డి లు శుక్రవారంనాడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రిజిస్టర్ లో అమ్మకాలకి డి బి టి లో అమ్మకాలకు వ్యత్యాసం ఉన్నందున మన గ్రోమోర్ సెంటర్, గిద్దలూరు లో రూ. 409150/- చక్రవర్తి ట్రేడర్స్ లో 178500/- కి ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు.అదేవిధంగా రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, ఓ. ఫార్మ్స్, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ లైసెన్స్ లో పొందుపరుచుకోవాలని డీలర్స్ కి సూచించారు.

# కాశిరెడ్డి కుంటాను సర్వే చేసిన అధికారులు





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 8**

గిద్దలూరు లోని నరవ రోడ్డు లో గల కాశిరెడ్డి కుంట ను మండల తహాశీల్దార్ ఎం ఆంజనేయ రెడ్డి నగరపంచాయతీ కమిషనర్ వెంకటదాస్ టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారంనాడు సర్వే అధికారులతో సర్వే చేయించారు ఈకుంటను కొందరు కబ్జాదారులు ఆక్రమించుకొని ఇండ్ల నిర్మాణాలు చేసుకొన్నారు'మరికొందరు స్థలాన్ని తమ ఖబంధ హస్తాలో ఉంచుకొన్నారు దాపుగా కుంట ఆక్రమణలకు గురైనది , అయితే గత శాసన సభ్యులు అన్నా రాంబాబు కుంట చుట్టూ ప్రహరీ నిర్మాణం చేయించారు .కుంటకు దక్షిణ భాగంలో కొంత భూమి ఆక్రమణలు ఉండటం కోర్టుల్లో కేసులు నడుస్తుండటం తో ప్రహరీ నిర్మాణం ఆప్రాంతం ఆగిపోయింది , ఇక్కడే వివాదంలో ఉన్న భవనం కుడాఉండటం ఆవివాదా భనం నిర్మించిన వ్యక్తి పై సోషల్ మీడియాలో, వార్తాపత్రికలలో కథనాలు రావటంతో భవనం నిర్మించిన వ్యక్తి భవనాన్ని కూల్చే ప్రయత్నం చేయగా నగరపంచాయతీ అధికారులు అడ్డుకున్న విషయం తెలిసిందే . అయితే శుక్రవారంనాడు అధికారులు కుంటను సర్వే చేశారు , కుంట ఎంత అక్రమణలో ఉందొ తేల్చాల్సివుంది , కుంట పూర్వ లెక్కల ప్రకారం తేల్చి ఇంతకు ఆక్రమించిన స్థలాలను స్వాధీనం చేసుకుంటారా లేక రాజకీయ వత్తులకు లొంగుతారా వేచి చూడాల్సిందే !!.

# ఎరువు దుకాణాల పై తనిఖీ చేసిన బాలాజీ నాయక్

### డీలర్లు రేట్లు తెలిపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



**త్రిపురాంతకం పెన్ పవర్ నవంబర్ 08**

త్రిపురాంతకం మండలం లోని మేడపి మరియు అన్నసముద్రం గ్రామాలలో అంతర్గత తనిఖీ బృందం లో భాగంగా డి బాలాజీ నాయక్,సహాయ వ్యవసాయ సంచాలకులు,దర్శి వారు పురుగు మందుల దుకాణములు ఆకస్మిక తనిఖీ చేశారు.డీలర్లు అందరూ తప్పనిసరిగా రిజిష్టర్లు మరియు బిల్లు పుస్తకాలు నిర్వహించాలని సూచించారు.ఎవరైనా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మినా,నకిలీ మందులు అమ్మినా కఠిన చర్యలతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని మరియు క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.అందరూ డీలర్లు రేట్లు తెలిపేలా సూచిక బోర్డులు ఉంచాలని సూచించారు.ఈ తనిఖీ లో త్రిపురాంతకం మండల వ్యసాయాధికారి కే నీరజ పాల్గొన్నారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై పాఠశాల విద్యార్థులకు అవగాహన



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 8**

కనిగిరి మండలం యడవల్లి గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, సమగ్ర శిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పియం రసూల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ బాలల హక్కులు, బాలల అక్రమ రవాణా గురించి వివరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీవాణి,మధు మహిళా డిగ్రీకళాశాల విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన



**పలమనేరు నవంబరు 08,(పెన్ పవర్)**

గంగవరం మండల కేంద్రంలోని శ్రీవాణి,మధు మహిళా డిగ్రీకళాశాలల్లో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరుజిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇందులో ప్రముఖ మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ.. నేడు విద్యార్థినులు చదువుల ప్రాముఖ్యతలో పడి వ్యక్తిగత పరిశుభ్రతలోనూ, ఆరోగ్య సంరక్షణలోనూ మరియు పౌష్టికాహారం తీసుకోవడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ముఖ్యంగా నగరాల్లో ఫాస్ట్ ఫుడ్స్ కు అలవాటు పడుతున్నారని,ఈ నిర్లక్ష్యపు అలవాట్ల వలన భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. కావున వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య సంరక్షణ,పౌష్టికాహారం మొదలగు ఆరోగ్య సూత్రాలు మెలకువలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (దృశ్యశ్రవణ) ద్వారా విద్యార్థులకు ఆమె వివరించారు. ఆలాగే రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యురాలు యం.ఆర్. అరుణ కుమారి మాట్లాడుతూ.. అమ్మాయిలు చదువులు, క్రమశిక్షణ,భవిష్యత్తు జీవితంలో ఎదురయ్యే సమస్యలపై మనోధైర్యంతో బాటు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని ఆమె అన్నారు. రెడ్ క్రాస్ కార్యదర్శి ఆర్.సహదేవ నాయుడు మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రక్తదానం మహా ప్రాణదానమని కావున రక్తదానం చేసి సమాజసేవలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కళాశాలల కరస్పాండెంట్స్ శ్రీవాణి, కృష్ణమూర్తి రెడ్డి దంపతులు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువు,ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలని, ఉన్నత స్థితికి ఎదగాలని అలాగే తల్లిదండ్రుల అశలు నెరవేర్చడానికి పట్టుదలగా కృషి చేయాలని కోరారు.

# పూరిగుడిసే దగ్ధం



**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 8**

గ్యాస్ సిలిండర్ లీకైయి మంటలు చెలరేగి పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండలంలోని కోమరోలు గ్రామంలో శుక్రవారం జరిగింది.విఆర్వో వెంకట సుబ్బయ్య సమాచారం మేరకు...కోమరోలు గ్రామానికి చెందిన పిడికిటి పెద్ద వీరయ్య ఇంటిలో ఎవరూ లేని సమయంలో గ్యాస్ సిలిండర్ లీకై అగ్ని ప్రమాదం జరిగి పూరి గుడిసె కాలిపోయింది.ఇంటిలో ఉన్న వంట సామాను,నిత్యావసర సరుకులు,బట్టలతో పాటు,గేదెల డైరీ ఫారం కోసం తెచ్చిన 1లక్షా 30 వేల రూపాయలు అగ్నికి ఆహుతయ్యాయి.ఈ సంఘటనపై తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు విఆర్వో వెంకట సుబ్బయ్య తెలిపారు.

# జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ డిఈవో

**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 8**

మండలంలోని చిన్నారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం డిప్యూటీ డిఈవో సామ్యూల్ జాన్ అకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పరిసరాలను, రిజిష్టర్లను పరిశీలించి అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ..పాఠశాలలోనీ విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. మెనూ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# బెంగళూరుకు ఆర్టీసీ సర్వీసులపై డిఎంను అబినందించిన పలమనేరు పరిరక్షణ సమితి

**పలమనేరు నవంబరు 08 (పెన్ పవర్)**

వారాంతపు దినాల్లో పలమనేరు నుండి బెంగళూరు నగరానికి రాకపోకలు సాగించడానికి విపరీతమైన రద్దీ ఉన్న దృష్ట్యా,పలమనేరు ప్రాంత వాసులు పడుతున్న కష్టాలను తీర్చే క్రమంలో భాగంగా,స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సహకారంతో శుక్ర,శని, ఆది,సోమవారాల్లో పలమనేరు నుండి బెంగళూరుకు కొత్తగా బస్సు సర్వీసులు నడపడాన్ని స్వాగతిస్తూ పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు స్థానిక ఆర్టీసీ డిపో నందు డిపో మేనేజర్ టీ కే స్వామిని కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, కార్యదర్శి నరసింహులు.. మాట్లాడుతూ కార్తీక సోమవారాల్లో రద్దీ దృష్ట్యా చుట్టు పక్కల ఉన్న శైవ క్షేత్రాలకు కూడా పలమనేరు డిపో ద్వారా ప్రత్యేకంగా సర్వీసులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారన్నారు. పలమనేరు



ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన ప్రయాణం చేసి పలమనేరు డిపో పటిష్ఠతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, విజయ్ కుమార్, దొరస్వామి, దవనముని, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిడ్స్ అందజేత

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 8**

కనిగిరి పట్టణంలోని సుభాష్ రోడ్ నందు గల శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నాసాకిట్స్ శుక్రవారం అందజేశారు. శ్రీచైతన్య స్కూల్లోని విద్యార్థులు విద్యార్థులను, పాఠశాల ఆవరణ జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం బాలాజీ, శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు హైస్కూల్ స్థాయిలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అన్ని రంగాలలో మన దేశానికి అత్యుత్తమైన పేరు తీసుకురావాలని ఆకాశించారు. కార్యక్రమంలో భాగంగా ఏజీఎం అంజయ్య, ఆరే అనిల్ కుమార్ కోఆర్డినేట్ వీరాంజనేయులు, దీమ్ రవికుమార్, శీను, ఏవో వెంకటేశ్వర్లు, మునీర్, నాస ఇంచార్జ్ సింగయ్య తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థి విద్యార్థులు ఎంతో సంతోషంగా నాసాకి సెలెక్ట్ అయిన విద్యార్థులు ఎంతో సంతోషించారు.



# ప్రజా పోరు కార్యక్రమంలో కరపత్రల పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు



**పెన్ పవర్ పామూరు నవంబర్ 08**

పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా పోరు కార్యక్రమాన్ని శుక్రవారం సుందరి భవనం సెంటర్ నుండి గ్రూప్ మీటింగు మరియు కరపత్రాలు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాడు మాలాద్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో దొరికి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. పనులు లేక యువత వలస పోతున్నారని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తి చేసి వలసలు నివారించాలని కోరారు. ప్రజలు లకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించకపోతే పాలకుల ఇష్టానుసారంగా ప్రజలపై భార మోపుతారని ఆరోపించారు. నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించే అంతవరకు సిపియం ఆధ్వర్యంలో పోరాటం ఆగవని అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ ఖాదర్ భాషా, చల్ల వెంకటేశ్వర్లు, యాట వీరనారాయణ, కే శంకర్, షేక్ మదరమ్మ, నాయబ, అల్లా బక్ష, పాల్గొన్నారు.

# మాలదారులకు చద్ది వడ్డిస్తున్న అన్నం సతీష్ ప్రభాకర్

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో చద్ది కార్యక్రమం-అన్నం సతీష్





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 8**

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మాల ధరించిన స్వాములకు ప్రతి సంవత్సరం చద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని సతీష్ అపర్ణ మెరైన్ అధినేత,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శ్రీ గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాలదారులకు 41 రోజులపాటు నిర్వహించే చద్ది కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేసి పడి వెలిగించారు. అనంతరం మాలదారులకు చద్ది వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల కేంద్రంగా మాల ధరించిన స్వాములకు గత 24 సంవత్సరాలుగా చద్ది కార్యక్రమం జరుగుతుందని, మొదటి ఐదు సంవత్సరాలు భక్తుల సహాయ సహకారాలతో ఆనాడు పెద్దలు నిర్వహిస్తే గత 19 సంవత్సరాలుగా తన వ్యక్తిగత నిధులతో స్వాములకు చద్ది ఏర్పాటు చేస్తున్నానని చెప్పారు. ఆర్థికంగా ముందు నేను ఉన్నప్పటికీ చద్ది ఏర్పాటు చేయడానికి చాలామంది కష్టపడుతున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. డిసెంబర్ 18వ తేదీన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి చద్ది కార్యక్రమం ముగుస్తుందని మాల ధరించిన మాలధారులు అందరు చద్ది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వెంకటేశ్వర్లు, గురుస్వామి సుబ్బారావు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణం చేపడితే చట్ట రీత్యా చర్యలు తప్పవు.

● రెవిన్యూ,పోలీసు శాఖల అధికార్లు హెచ్చరిక .



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 8:** మండలం లోని కినపర్తి పంచాయితీ వలసంపేట రెవిన్యూ గ్రామం పరిదిలో ప్రధాన రహదారినీ అనుకుని ఉన్న గాయాలు భూమి లో ఎవరైనా వ్యక్తులు అక్రమ నిర్మాణాలు జరిపితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవటం తప్పదని తహసీల్దార్ ఎల్ వి ప్రసాద్ మరియు ఎస్ ఐ కిషోర్ వర్మ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు కినపర్తి పంచాయితీ వి అర్ ఓ గంగా భవానీ మరియు అర్ ఐ,సర్పంచ్ రిములు శ్రీనివాస్ పోలీస్ అధికార్లు ఆధ్వర్యంలో ఇక్కడ వలసంపేట గ్రామం నందు ప్రభుత్వ గాయాలు భూమి,సర్వే నెంబర్ 51, లో విస్తీర్ణం లో 4-94 సెంట్లు భూమిలో (జాతీయ రహదారి ఎన్ హెచ్ 516 ఈ లో వద్ద) 0- 32 సెంట్లు భూమి పోయిందనీ,దీని మిగులు భూమి 4-62 సెంట్లు భూమి నీ కృషాదేవిపేట కు చెందిన తానరీ నా (బి సి ) కి చెందిన గిరిజనేతరుడై ఉన్న వ్యక్తి సాగుచేస్తు అక్రమ నిర్మాణం చేస్తుండగా ,సర్పంచ్ , వి అర్ ఓ గంగా భవానీ ,అర్ ఐ ,గ్రామస్తులు అందరి కలిసి ఈ స్థలంలో అక్రమ నిర్మాణం జరిపితే చట్ట రీత్యా చర్యలు తీసుకోవటం తప్పదనంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు వి అర్ ఓ గంగా భవాని ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వి. వరప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వి.వరప్రసాద్ శుక్రవారం జీకే వీధి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. జీకే వీధి సీఐగా బాధ్యతలు స్వీకరించిన వరప్రసాద్ గతంలో విజయవాడ సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు.

# గ్రామాలలో క్యాన్సర్ సర్వే








**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 8**

మండలంలోని అన్ని గ్రామాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే కు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని పొన్నలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ కృష్ణ చైతన్య డాక్టర్ రవి కిరణ్ డాక్టర్ మల్లికార్జున రావు డాక్టర్ ఉమీరా సంయుక్తంగా ఏర్పాటుచేశారు. ఈ శిక్షణ శిబిరంలో మండలంలోని 15 సచివాలయాలకు సంబంధించిన ఏఎన్ఎంలు ఎంఎలెచ్పిలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే నిర్వహించడానికి ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వేని కుటుంబం లోని ప్రతి ఒక్కరి వివరాలను నిదానంగా అడుగుతా అన్ని వివరాలు సేకరించాలన్నారు. 18 సంవత్సరాల దాటిన ప్రతి పౌరుడి యొక్క వివరాలను ఈ సర్వేలో వివరాలు పొందుపరచాలి అన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ కార్యక్రమం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీఓ ఆఫీస్ మీదుగా మెయిన్ రోడ్ లో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో నినాదాలను చేస్తూ చుట్ట బీడీ సిగరెట్టు తాగొద్దు - క్యాన్సర్ కు గురి కావొద్దు అని, అపోహలు నమ్మొద్దు- వైద్యాధికారుల సలహా ముద్దు అని, పాన్ పరాగ్ గుట్కా కైని వాడొద్దు- క్యాన్సర్ కు గురికావద్దు,ఆరోగ్య సిబ్బందికి సహకరించండి - మీ ఆరోగ్య రక్షణకు భరోసా అందుకోండి, మన అందరి లక్ష్యం క్యాన్సర్ రహిత సమాజం అంటూ ముందుకు సాగారు. ఈ స్లోగన్లతో మండలంలోని ఇప్పగుంట గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి గ్రామస్తులకు క్యాన్సర్ కు సంబదించిన వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుబ్బారావు , పబ్లిక్ హెల్త్ నర్స్ శైలజమ్మ , ఆరోగ్య విస్తరణాధికారి సురేష్ బాబు , సూపర్వైజర్లు శ్రీనివాసరావు , జ్యోతి , సుజాత, అన్ని గ్రామాల ఏఎన్ఎంలు, ఎమ్మెల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వనాధుని వారి పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర



**పెన్ పవర్ పామూరు నవంబర్ 08**

పట్టణములోని సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపం నందు శుక్రవారం విశ్వనాధుని వారి పెళ్లి వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యారవ శ్రీనివాసులు గార్లు ఆర్యవైశ్య ప్రముఖులు విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి), బిజెపి రాష్ట్ర నాయకులు కొండిశెట్టి రమణయ్య, పట్టణ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## జెసి గారు న్యాయవాదులపై కక్ష ఎందుకు




**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 8**

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ తీరుకు నిరసనగా బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు దాసు ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో కోర్టు సెంటర్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ కోర్టులో వేసిన కేసును జాయింట్ కలెక్టర్ వెంటనే విరమించుకోవాలని, న్యాయవాదులపై న్యాయ వ్యవస్థ పై దురుసుగా వ్యవహరించడం తమ మనుగడకు ఇబ్బందిగా ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ దగ్గర ఉన్న కేసులను స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించాలని, జిల్లా కోర్టు నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని,తమ సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్ కు తెలియజేసేందుకు నేడు ర్యాలీగా బయలుదేరి వెళ్తున్నామని తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు




**పొన్నూరు పెన్ పవర్ నవంబర్ 8**

పట్టణంలోని 31 వార్డుల్లో పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు శుక్రవారం 26వ వార్డులోని గాజులపాలెంలో జరుగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. డివిసి కాలనీ కి వెళ్ళు మార్గంలో ఎన్జీవో కాలనీలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న వ్యర్థాలను వెంటనే తొలగించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా విక్రయిస్తున్న 21 మద్యం బాటిళ్లు స్వాధీనం

**గిద్దలూరు ఎక్సైజ్ అధికారుల అదుపులో కొమరోలు వాసి**

**అనధికారికంగా మద్యం బాటిల్లు కలిగి ఉండటం, విక్రయించటం చట్టరీత్యా నేరం**

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 8**

కొమరోలు అనధికారికంగా మద్యం బాటిల్ కలిగి ఉన్న ఒక వ్యక్తిపై గిద్దలూరు ఎక్సైజ్ అధికారులు శుక్రవారం వలపన్ని దాడి చేశారు. డిప్యూటీ కమిషనర్ ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ ,ఒంగోలు మరియు డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ప్రకాశం జిల్లా వారి ఆదేశాల మేరకు గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పలు మండలాలలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు .అందులో భాగంగా శుక్రవారం కొమరోలు పట్టణంలో అనధికారికంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న ఒక వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 21 మద్యం క్వార్టర్ బాటిల్లు స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. అనధికారికంగా మద్యం బాటిల్లు కలిగి ఉండటం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు .అనధికారికంగా మద్యం బాటిళ్లు కలిగి ఉండటం, విక్రయించే వారి సమాచారాన్ని తెలియజేసి ఎక్సైజ్ శాఖకు సహకరించాలని ,సమాచారం తెలియజేసిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని గిద్దలూరు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.



# సింగరాయకొండ చేపల మార్కెట్ ని సందర్శించిన మంత్రి....

## మార్కెట్లో పార్కింగ్ కి స్థలం కేటాయించాలని మంత్రిని కోరిన వ్యాపారస్తులు....

## పార్కింగ్ కి స్థలం కేటాయించడంతో పాటు మరుగుదొడ్లు నిర్మిస్తామన్న మంత్రి డోలా....





**సింగరాయకొండ, పెన్ పవర్ నవంబర్ 8**

చేపల మార్కెట్ లో పార్కింగ్ కి స్థలం కేటాయించడంతోపాటు, మరుగుదొడ్లు నిర్మిస్తామని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శుక్రవారం నాడు మంత్రి ప్రకాశం జిల్లా సింగరాయకొండ లోని చేపల మార్కెట్ ని సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్లో పార్కింగ్ కి స్థలం కేటాయించాలని వ్యాపారస్తులు మంత్రిని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ పార్కింగ్ కి స్థలం కేటాయించడంతో పాటు మార్కెట్లో పనిచేసే సిబ్బందికి మరుగుదొడ్లు కూడా నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మార్కెట్లో పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గాలి హరిబాబు, వేల్పుల వెంకటరావు,మించల బ్రహ్మయ్య, నక్క బ్రహ్మేశ్వర రావు,చీమకుర్తి కృష్ణ, సవిడి బోయిన మురళి, మసనం రాజగోపాల్, రాయి రవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తి పట్టణంలో పండగల సమయంలో తాత్కాలిక వస్త్ర దుకాణాలకు అనుమతి ఇవ్వకండి. వస్త్ర సంఘం



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,నవంబర్ 08**

శ్రీకాళహస్తి టెక్స్టైల్స్ మరియు రెడిమేడ్ వర్తక సంఘం రాబోవు నూతన సంవత్సరం 2025 మరియు మకర సంక్రాంతి పండుగల సందర్భముగా ఇతర ప్రాంతముల వారికి తాత్కాలిక వస్త్ర దుకాణములు ఏర్పాటుకు అనుమతి నిరాకరించి శ్రీ కాళహస్తి పట్టణం లోని వస్త్ర దుకాణాల యజమానులను అదుకోవాలని వస్త్ర దుకాణాల సంఘం వారు శుక్రవారం పురపాలక సంఘం కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫంక్షన్ హాల్స్, కళ్యాణ మండపములు మరియు ప్లాట్ ఫామ్స్ యజమానులు నూతన సంవత్సరం, మకర సంక్రాంతి పండుగల సందర్భంగా సంవత్సరంలో అధిక శాతం వ్యాపారం జరుగుతుంది. కావున కళ్యాణమండపాలు, ఫంక్షన్ హాల్ యజమానులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారుల వారికి అద్దెకు ఇవ్వకుండా స్థానిక వ్యాపారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్




**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 8**

ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ప్రతీకార చర్యలతో రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది పొత్తులతో కత్తులు దూస్తున్నా కూటమి ప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం అవినీతి పాలన కొనసాగుతుందని , అరాచకం హద్దు లేకుండా పోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే ప్రజా వ్యతిరేక చర్యలతో అణచివేత చర్యలు మొదలయ్యాయని అన్నారు. ఐదేళ్ళ పాలనలోనే అత్యాచారాలు, హత్యలు జరిగాయని,చిన్నారి పదికందులను,ముదుసలి వారిపై కూడాకామందులు బరి తెగించి ఆఘాయిత్యాలకు పాల్పడటం సిగ్గుచేటని.రాష్ట్రంలో అటవిక పాలన కొనసాగుతుందని విమర్శించారు. సోషల్ మీడియాలో గతంలో ప్రశ్నించిన వారిపై ఇప్పుడు కక్షపూరిత చర్యలు తీసుకుంటున్నారని,అభివృద్ధిని మరచి ఆరాచకమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆకర్షితులు పట్టం కట్టారని కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రతీకార ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో అక్రమ బియ్యం, అక్రమ ఇసుక పేకాట క్లబ్బులు. జరుగుతున్నాయన్నారు. వాటి విషయాన్నీ ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం మన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడతామనడం భయభ్రాంతులను చేయడం ఎంత వరకు సబబని ఆయన ప్రశ్నించారు . అమరావతికి దగ్గర గుంటూరు విజయవాడ కేంద్రంగా అక్రమంగా పేకాట క్లబ్బులు జరుగుతున్నాయని ప్రజలు నాశనం అవుతున్నారని, రాజ్యాంగబద్ధంగా గెలిచిన నాయకులకు విలువ ఇచ్చే స్థితిలో ఈ కూటమి ప్రభుత్వం లేదన్నారు. అధికారమనేది ప్రజలు ఇచ్చారని పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి విలువ ఇవ్వాలని అలా కాక వైకాపా సర్పంచులను విస్మరించిన ఘనత వారికి నిధులు మంజూరు చేయకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకొనటం ప్రజలు చూస్తూనే ఉన్నారని అన్నారు. ప్రజా ఓటు బలంతో గెలిచిన నాయకులకు సంబంధం లేకుండా ఓటమి చెందిన నాయకులకు ప్రోటోకాల్ చేయడం ప్రభుత్వ అధికారుల పనితీరుకు నిదర్శనంగా మారిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులపై కేసులు నమోదు చేస్తున్న పోలీసులు తాను పెట్టిన పోస్టులకు అసభ్యకరమైన రీతిలో పోస్టులు పెడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పోలీసు శాఖను ఆయన ప్రశ్నించారు.నాయకులనే వారు వస్తుంటారు పోతుంటారు కానీ అధికారులు ప్రజల మన్ననలను పొందాలని అలా కాక ఒక పార్టీకి కొమ్ము కాస్తే ప్రజలు కూడా అటువంటి అధికారులకు విలువ ఇవ్వరని ఆ విషయాన్ని అధికారులు గుర్తు చేసుకోవాలన్నారు. తమపై ఎన్ని కేసులు నమోదు చేసిన, ప్రభుత్వ అవినీతిని తాము ప్రశ్నిస్తే ఉంటామని కేసులు నమోదు చేస్తే బెదిరే పరిస్థితిలో లేమని అన్నారు. అధికారులు కూడా నిబద్ధతతో నిజాయితీగా విధులు నిర్వహించాలని పార్టీలకు కొమ్ముకాస్తే ప్రజల దృష్టిలో చులకన అవుతారని విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్ రెడ్డి సర్పంచ్ రామావత్ అరుణాబాయి నాయకులు వెంకటేశ్వర రెడ్డి మూడమంచు బాల గురవయ్య, ఒంగోలు సుబ్బారెడ్డి ,సయ్యద్ జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో విప్లవాత్మక ఆవిష్కరణ...." రేడియోలజీ"

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి






**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 8**

వైద్యో నారాయణో హరి అన్నారు పెద్దలు. ప్రాణాలు కాపాడే వైద్యుడే సాక్షాత్తు భగవంతుడే. వైద్యం చేయాలంటే నేటి ఆధునిక యుగంలో రోగాన్ని గుర్తించాలి . అంతు చిక్కని రోగాలతో సతమతమవుతున్న మనిషికి ఒక వరములా ఆవిష్కృతమైంది రేడియోలజీ యని జనవిజ్ఞానవేధిక రాష్ట్రనాయకులు ప్ స్వరూపరెడ్డి పెకొన్నారు. వ్యాధులను గుర్తించడానికి సరైన టెక్నాలజీ లేని ఆరోజుల్లో చాలా క్లిష్టతరమైన పరిస్థితి ఎదుర్కోవలసి వచ్చిందని. ఈ క్రమంలో వైద్యరంగంలో ఎన్నో వినూత్నమైన మార్పులు వచ్చాయి. సాంకేతికంగా ఎన్నో మైలురాళ్లు అధిగమించి నేడు ఎలాంటి జబ్బునైనా గుర్తించి క్షణాల్లో తగిన చికిత్స అందించడానికి వచ్చిన టెక్నాలజే "రేడియోలజీ." అన్నారు. వైద్య రంగంలో వినూత్న మార్పులకు నాంది పలుకుతూ వచ్చిన రేడియోలజీ ఆరోగ్య సంరక్షణలో రోగ లక్షణాలను గుర్తించే విషయంలో బహుముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఈ రేడియోలజీ యొక్క ఆవశ్యకత, ప్రాముఖ్యత, అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా నవంబర్ 8న అంతర్జాతీయ రేడియోలజీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రపంచంలో కొన్ని ఆవిష్కరణలు యాదృచ్చికంగా జరిగాయని. ఎక్స్ కిరణాల ఆవిష్కరణ కూడా ఇలాగే జరిగిందని.వీటి ఆవిష్కరణతో రేడియోలజీ రంగం అభివృద్ధి చెందిందన్నారు.యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ (ఇఎస్ఆర్), రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా (ఆర్ఎస్ఎన్ఎ), అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ (ఎసిఆర్) కలిసి సంయుక్తంగా 2012లో ఈ దినోత్సవాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 లకు పైగా జాతీయ, ఇతర సంస్థలు ఈ అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని జరుపుకుంటాయని. ఎక్స్-రేను కనుగొన్న రోజును పురస్కరించుకొని ఈ దినోత్సవం జరుపబడుతోందన్నారు. 2011లో ప్రారంభించిన యూరోపియన్ రేడియాలజీ దినోత్సవం, ఆ మరుసటి సంవత్సరం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవంగా మార్చబడిందన్నారు. ఎక్స్ కిరణాలను కనుగొన్న విలేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ వర్ధంతి సందర్భంగా 2011, ఫిబ్రవరి 10న యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ ఆధ్వర్యంలో మొదటి, ఒకేఒక యూరోపియన్ రేడియోలజీ దినోత్సవం జరిగిందని. ఆ దినోత్సవం విజయవంతం అవడంవల్ల దీనిని అంతర్జాతీయ రేడియోలజీ దినోత్సవంగా నిర్వహించడానికి యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ సంస్థ రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా, అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ సంస్థల సహకారం తీసుకుందని. ఈ దినోత్సవం రోంట్జెన్ వర్ధంతి రోజు నుండి అతను ఎక్స్-రే కనుగొన్న నవంబరు 8 తేదీకి మార్చాలని నిర్ణయించారన్నారు. 1895, నవంబరు 8న విలేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ కాథోడ్ కిరణాలనుపరిశోధించేటప్పుడు అనుకోకుండా ఎక్స్ కిరణాలను కనుగొనడంతో రేడియాలజీ వైద్య విభాగానికి పునాది పడిందన్నారు. ఈ ఆవిష్కరణ రోగ లక్షణాల సూచికకు వివిధ పద్ధతులను చేర్చుడానికి, ఆధునిక వైద్య అంశంగా స్థిరపడిందని.ఆ కిరణాలను క్షుణ్ణము గా పరిశోధించి , డిశంబరు 28 - 1895 నాడు ప్రపంచానికి వెల్లడి చేశారని.దీనికి మొదటి నోబెల్ బహుమతి (1901)రాంట్ జెన్ ను వరించినదని ఆయన ఎక్స్ రేకు పేటెంట్ తిరస్కరించి వాటిపై అనేక పరిశోధనలు జరిగేందుకు అవకాశము కల్పించారని పేర్కొన్నారు. ఏక్స్ రే ఆవిష్కరణకు పూర్వము వైద్యుని హస్తం మాత్రమే వ్యాధి నిర్ధారణ పరికరముగా ఉండేదని.ఎక్స్ -రే వైద్యులకు దృష్టిని అందించినది అంటే అతిశయోక్తి కాదు వ్యాధిగ్రస్తుడి పొట్టకోసి వ్యాధి నిర్ధారణ చేయుట ఎక్స్ రే ముందు సాధారణమైన వైద్యనిర్ధారణ పద్ధతిగా ఉండేదని.ఎక్స్ రే కనిపెట్టిన వంద ఏళ్ళ తరువాత , ఇప్పుడు ఆ విధమైనఘుసర్జరీలుఅరుదైపోయాయి.వ్యక్తి ఆరోగ్యము నిర్ధారించడానికి, లేదా వ్యాధిని గుర్తించడానికి వైద్యులు సంప్రదించే వైద్యుడు రేడియాలజిస్ట్. ఆధునిక వైద్యము అందించే ప్రతి హాస్పిటల్ నందు రేడియాలజీవైద్యులు కీలక భూమిక నిర్వహిస్తారన్నారు . అత్యవసర కేసులలో స్కానింగ్ పరీక్షలు చేయకుండా వ్యాధి చికిత్సాపద్ధతులను అనుసరించడము కత్తిమీద సాము లాంటిదే నని. అవససరమైన స్కానింగ్ పరీక్షలు చేయకుండా , రోగనిర్ధారణ లేకుండా ట్రయల్ -ఎర్రర్ పద్ధతిలో వైద్యము చేయడాన్ని న్యాయాస్థానాలు మెడికల్ నెగ్లిజెన్స్ గా పరిగణిస్తాయన్నారు. వైద్య శాస్త్రం అభివృద్ధిచెందిన క్రమాన్ని పరిశీలిస్తే అత్యంత ఆశ్చర్యకరమైన సంఘటనల సముదాయం ద్వారానే మనము పురోగమించాము అనిగ్రహించవచ్చుఅన్నారు. రేడియోలజీ విభాగములో ఎక్ష్-రే , ఫ్లోరోస్కోప్ , అల్ట్రాసౌండ్ , డాప్లర్ , మమ్మోగ్రఫీ మొదలైన పరికరాలు వాడుతూ ఉన్నారని. ఈ పరికరాలు ఉపయోగించి వ్యాధి నిర్ధారణ చేయడాన్ని "డయాగ్నోస్టిక్ "రేడియోలజీ అనీ, ఇవే పరికరాలు వాడి చికిత్సచేసే పద్ధతిని " ఇంటర్ వెన్సనల్ " రేడియోలజీ అంటారన్నారు. ఎక్స్ రే చాతి వ్యాధులకు, ఎముకలు , కీళ్ళవ్యాధులకు వినియోగిస్తారు. అత్యంత చవకైన ఈ పరీక్ష ద్వారా అత్యంత విలువైన సమాచారము లభిస్తుందన్నారు. ఫ్లోరోస్కోపి అనే పద్దతి ద్వారా అన్నవాహిక, ప్రేగు, గర్భాశయం , మూత్రశయం వ్యాధులను తెలుసుకోవచ్చునన్నారు. అల్ట్రాసౌండ్ ద్వారా పిండము గర్భాశయములోఎలావుంది అన్న ప్రాథమిక అంశము , కడుపునొప్పి ,బహిష్టు సమస్యలు , ఆగని విరేచనాలు గురించి , కొన్ని రకాల క్యాన్సర్లును గుర్తించ డానికి వీలు కలిగిందని .గుండె వ్యాధులుఅర్ధముచేసుకోవడానికి ఎకోడాప్లర్ పరీక్ష నిర్వహిస్తారన్నారు. అవయవాల స్థాయినుంచి కణాల స్థాయికి ఇమేజింగ్ ప్రక్రియను సాధించిన అత్యంత న్యూతన పరికరము " పెక్ట్ స్కానర్ .అతి చిన్న కణుతులు గుర్తించడానికి , క్యాన్సర్ స్టేజింగ్ లోనూ ఈ పరికరము ప్రముఖ స్థానము ఆక్రమించి ఉన్నదన్నారు. మమ్మోగ్రఫీ స్కానింగ్ ద్వారా చేతికి అందని అత్యంత చిన్న కణుతులను గుర్తించవచ్చున్నారు. ప్రాథమిక దశలో రొమ్ము క్యాన్సర్ గుర్తిస్తే పూర్తి చికిత్స సాధ్యమవు తుందన్నారు. 40 ఏళ్ళ పైబడిన స్త్రీలందరు ప్రతి ఏటాఈపరీక్షచేయించుకోవడము ద్వారా రొమ్ము క్యాన్సర్ గుర్తించి మంచి చికిత్స పొందవచ్చునన్నారు . కోతలేకుండా చిన్న చిన్న సూదులద్వారా కొన్ని ప్రత్యేకమైన వ్యాధులను నయము చేయవచ్చునన్నారు. రక్తనాళం ద్వారా సూదిని పంపించి చేసే పద్ధతిని వాస్కులర్ ఇంట్రవెన్షన్ రేడియోలజీ అంటారని. చర్మము ద్వారాచేసే విధానాన్ని నాన్ వాస్కులర్ ఇంటర్వెన్షన్ రేడియోలజీఅంటారన్నారు. జనబాహుళ్యము లో వున్న యాంజియోప్లాస్టి , స్టెంటింగ్ మొదలైనవి ఈ విభాగము నకు చెందినవేనన్నారు.రేడియోలజీ పరీక్షల వలన ఆడశిశువులను గర్భములో విచ్చిన్నము చేస్తూ ఉన్నారని . ప్రతి మంచి పనికీ కొన్ని చెడు ప్రబావాలు , నష్టాలు ఉంటాయన్నారు. మానవులు కొత్త ప్రయోగ పరికాలను మంచి కోసమే వాడుకోవాలని కోరారు.

## సీసీ కెమెరాల పర్యవేక్షణలో

# కొమరోలు పట్టణం

**ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు లో, పలు వీధులలో17 సీసీ కెమెరాలు ఏర్పాటు.**

**మరికొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు -కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్.**

**పోలీసు ఉన్నత అధికారుల సూచనలు సలహాలు ఆదేశాల మేరకు**

**సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. -ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్**

**ఎస్సై వెంకటేశ్వర నాయక్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హ్యాట్సాఫ్ చెబుతున్న పట్టణ ప్రజలు.**







**కొమరోలులో పెన్ పవర్ నవంబర్ 8**

కొమరోలు పట్టణం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పట్టణ మొత్తము సీసీ కెమెరాలు పర్యవేక్షణలోనికి వచ్చినట్లుంది. పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాలు, సూచనలు ,సలహాల మేరకు కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొమరోలు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నారు. గత రెండు రోజులుగా కొమరోలు లోని ఉత్తరం వైపున గల సాయిబాబా ఆలయం వద్ద నుంచి దక్షిణం వైపున గల రెస్టారెంట్ వరకు 12సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సాయిబాబా గుడి సమీపంలో, బస్టాండ్లో ,స్టేట్ బ్యాంక్ కి వెళ్లే రోడ్డులో ,పోలీస్ స్టేషన్ కి వెళ్లే రోడ్డులో ,ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో, మద్యం విక్రయించే షాపుల వద్ద ,ప్రభుత్వ హై స్కూల్ వద్ద ,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద, ఎంపీడీవో ఆఫీస్ కి వెళ్లే రోడ్డు కూడలిలో, ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల వద్ద , విద్యుత్ సబ్స్టేషన్ సమీపంలో ,పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు .ఇక ఇస్లాంపేటలోని జామియా మసీదు వద్ద తో పాటు పలు వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నారు .ఇంకా అవసరమైన వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నట్లుగా ఎస్ఐ తెలిపారు. గత రెండు రోజులుగా ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ వీధులలో పర్యటిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో దొంగల కదలికలను ,అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి ,కొత్త వ్యక్తుల సంచారాన్ని గుర్తించటానికి, ఆకతాయిలా ఆగడాలను నిరోధించడానికి, మహిళలు , విద్యార్థినులపై ఈవ్ టీజింగ్ నిరోధానికి ప్రమాద సంఘటనపై దర్యాప్తు వేగవంతం చేయడానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేశామని ఎస్సై తెలిపారు. ,సీసీ కెమెరాలను సద్వినియోగం చేసుకుంటూ వాటిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలు అందరిపై ఉన్నదని ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. కొమరోలు పట్టణంలో దాదాపు 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల పట్టణంలోని వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు విద్యావేత్తలు వివిధ వర్గాల ప్రజలు రాజకీయ నాయకులు హర్ష వ్యక్తం చేస్తూ ఎస్సై వెంకటేశ్వర్లు నాయకులు అభినందిస్తున్నారు. శిథిలావస్థలో అధ్వాన్నంగా ఉన్న కొమరోలు పోలీస్ స్టేషన్ లోని ఎస్సై గదిని, స్టేషన్ ఆవరణను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసిన ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్, పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు కు నడుం బిగించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తవుతున్నది. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గతంలో ఏ పోలీస్ ఆఫీసర్ కూడా చేయలేదని పలువురు వ్యాఖ్యానిస్తూ, ఎస్సై వెంకటేశ్వర్లు నాయకులు హాట్సాఫ్ చెబుతున్నారు.

## గ్రామాల్లో శత శాతం అక్షరాస్యత పై వాలంటీర్ టీచర్స్ కు శిక్షణ.

**కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు వెల్లడి**



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 8:** మండల పరిధిలో మారుమూల గ్రామాలతో సైతం శత శాతం అక్షరాస్యత లేకుండా సాధించాలని అందుకోసం వాలంటీర్ టీచర్స్ కృషి చేయాలని ,ఎంపీపీ బడుగు రమేష్ బాబు ,ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ అన్నారు. ఉల్లాస్"ప్రత్యేక అక్షరాస్యత నిర్మూలన లో భాగంగా మండలం పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలో అన్ని పంచాయితీల్లో వాలంటీర్ టీచర్స్ కు " ఉల్లస్ "ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు ఎంపీపీ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ... నిరక్షరాస్యత నిర్మూలన లో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా కల్పిస్తున్న ఈ ఉల్లాస్ పథకం ద్వారా గ్రామాల్లో నేటికీ చదువు రాని వారిని గుర్తించి తగిన అక్షరాలను నేర్పించాలని అన్నారు.వీరికి ఎంపీడీవో ప్రసాద్,సీడీపీఓ విజయ కుమారి లు శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంఈ ఓ రాంబాబు,,వెలుగు ఏ పిఎం సాధన,పలువురు వాలంటీర్ టీచర్స్ పాల్గొన్నారు.

## 12 వ వార్డు లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

- లీలాసుందరయ్యనగర్ లో టిడిపి సభ్యత నమోదుకు విశేష స్పందన



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 8** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మికంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం విశాఖ తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు.ఆదేశాలతో 12 వ వార్డు బూత్ నెంబర్ 24 లో గల లీలాసుందరయ్యనగర్ నందు కాలనీ అధ్యక్షులు మరియు విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రతీ ఒక్కరితో పార్టీ సభ్యత్వ నమోదు చేయించి సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు.వార్డు అధ్యక్షులు సత్యం. పందిరి నర్సింగ్ రేపాక భసవదేవుళ్ళు,రాపర్తి గణపతి, గురజాపు వాసు,సర్వసిద్ధి గోపీసాయి,ఒమ్మి సంజయ్, అప్పాజీ,సియాద్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# 3 వ రోజు వెలుగు వివో ఏ లు యొక్క నిరవధిక సమ్మె....!




**కొయ్యూరు పెన్ పవర్ నవంబర్ 8:** 8నెలలు జీతాలు లేక కొయ్యురు మండల కేంద్రంలో మండలం లోని వివోఏలు ప్రతి దుకాణానికి వెళ్లి బిక్షాటన చేయటం జరిగింది. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం మా సాధారణమైన సమస్యలు పై దృష్టి పెట్టి పరిస్కారం దిశగా చూడాలి, లేకుంటే మరల భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాకు సిద్ధం అవ్వటం జరుగుతుంది. అని కొయ్యురు మండలం వెలుగు యూనియన్ అధ్యక్షులు కాళ్ళ మల్లేష్ డిమాండ్ చేశారు. అనంతరం వెలుగు కార్యాలయ నుండి వివో ఏలు యూనియన్ నేతలు ర్యాలీగా వెళ్లి మా న్యాయమైన కోరికలు తీర్చాలంటూ ఫ్లెక్సీ కార్డులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో సెక్రటరీ సర్ల. శోభన్, శాంతకుమారి, చంటిబాబు, పుష్ప, రమణబాబు, భవాని తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సోవం ర్యాలీ

- కింగ్ జార్జి సూపరింటెండెంట్ డా.పి.శివానంద,




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవం బర్ 08** :క్యాన్సర్ వ్యాధి నివారణ దిశగా ప్రజల్లో అవగా హన పెంచాలని ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సోవం సందర్భంగా ర్యాలీని శుక్రవారం కింగ్ జార్జి సూపరింటెండెంట్ డా.పి.శివానంద, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా,జి. బుచ్చిరా జు నిర్వహించారు.ఈ ర్యాలీ లో మాట్లాడుతూ క్యాన్సర్ నివారణ మరియు ముందస్తు గుర్తింపు గురించి 6 బ్యాచుల్లో ఫీల్డ్ స్టాప్ కు శిక్షణ ఇప్పిం చామని మరియు ఆ స్క్రీనింగ్ లో క్యాన్సర్ లక్షణాల గల రోగుల కు తదుపరి నిర్ధారణ పరీక్షలు జరిపించుటకు కింగ్ జార్జి ఆసుపత్రి నందు ప్రివెంటివ్ అంకాలజి ఓ.పి. విభాగాన్ని కె.జి.హెచ్, సి.యస్.ఆర్. బ్లాకు నందు ఓ.పి. నంబరు 40 నందు ప్రతీ మంగళవారం మరియు గురువారం ఓ.పి. ని నిర్వహించెదరు. ఈ ఓ.పి. విభాగాన్ని నవంబర్ 12 వ తేదిని ప్రారంభించు చున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.పి.శివానంద ,ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సి పాల్ డా.జి.బుచ్చిరాజు, కె.జి.హెచ్ ప్రివెంటివ్ అంకాలజీ నోడల్ ఆఫీసర్ డా.కె. సాయి సుష్మా, మెడికల్ అంకాలజీ విభాగాధిపతి డా, కె. శిల్ప, రెడియోషిన్ అంకాలజీ విభాగాధిపతి డా,పాం దురంగ కుమారి, సర్జికల్ అంకాలజీ విభాగాధిప తి డా,గురురాఘవేంద్ర నాయక్, కె.జి.హెచ్ నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్- 1 పద్మావతి మరియు నర్సింగ్ విధ్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలపై పోస్టులు పెడితే తాట తీస్తాం

- వై.సీ.పీ ఇక చరిత్ర పుటలకే పరిమితం
- ఒకప్పుడు ఆ పార్టీ ఉండేదని భవిష్యత్ లో చెప్పుకుంటారు
- నియోజవర్గ ఇంచార్జీలు కూడా దొరకని దుస్థితి లో ఉంది
- భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి, పెన్ పవర్, నవంబర్ 08** :వై.సీ.పీ మునిగిపోయిన నావ అని, తొందర్లోనే చరిత్ర పుటల్లో కలిసిపోతుందని భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఒకప్పుడు వై.సీ.పీ. అనే రాజకీయ పార్టీ ఒకటి ఉండేది. ఒకసారి అధికారంలోకి వచ్చి తర్వాత అంతర్ధానమైపోయిందని భవిష్యత్ తరాలు చెప్పుకుంటాయని తెలిపారు.శుక్రవారం మధు రవాడ జోనల్ ఆఫీస్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వై.సీ.పీ.కి ఎక్స్ పైరీ డేట్ అయిపో యిందని చెప్పారు. మళ్లీ అధికారంలోకి వస్తామ ని పగటి కలలు కంటున్న జగన్మోహన్ రెడ్డికి 175 నియోజకవర్గాల్లో కనీసం సమన్వయక ర్తలు దొరకని దుస్థితి నెలకొందని ఎద్దేవా చేశా రు. వైసీపీ ముఖ్య నేతలు సైతం వేరే పార్టీల్లోకి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉండగా రోడ్లపై పరదాలు కట్టుకుని కొంచెం దూరానికే హెలికాప్టర్ లో ప్రయాణించడం ద్వారా అహంకార ధోరణి ప్రదర్శించుకున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి మంత్రులు,ఎమ్మెల్యే లకు అపాయింట్మెంట్ ఇచ్చేవారు కాదని, ఇప్పు డు పది మంది కలిస్తే చాలనుకునే దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు. కూటమి నేతల మధ్య అంతరం పెరగాలని గోతి కాడ నక్కల్లా ఎదురుతెన్నులు చూస్తున్న వైసీపీ నాయకుల ఆశలు ఎన్నటికీ నెరవేరవని చెప్పారు. అగ్రనా యకత్వం మధ్య మైత్రి బంధం ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యం, మానవత్వం, మంచితనం గురించి జగన్ చెబుతుంటే దెయ్యా లు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని తెలిపారు. 23 సభ్యులున్న టీ.డీ.పీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్ష హోదా కూడా దక్కదని సీ.ఎం.గా గత అసెంబ్లీలో అహంకారం తో మాట్లాడిన జగన్ 11 సభ్యులతోనే ప్రతిపక్ష హోదా గురించి వెంపర్లాడటం ఆయన దిగజారు డుతనానికి నిదర్శనమని విమర్శిస్తూ జగన్ పాత వీడియోను ప్రదర్శించారు. ప్రతిపక్ష హోదా లేనందున అసెంబ్లీకి వచ్చినా మైకు ఇవ్వరు కాబట్టి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానని చెప్పడం హాస్యాస్పదమని చెప్పారు.అధికారం పోయాక శుద్ధ పూస కబుర్లా సోషల్ మీడియా లో ఫార్వర్డ్ పోస్టులను చేసిన వారిని సైతం టార్గెట్ చేసి పోలీసు వేధింపులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు శుద్ధ పూస కబుర్లు చెబుతున్నారని గంటా ధ్వజమెత్తారు. ఒక పోస్టు ఫార్వర్డ్ చేసిన కారణంగా తన ఆత్మీయ మిత్రుడు నలంద కిషోర్ ను వేధించి పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ లపై ఇష్టానుసారంగా సోషల్ మీడియా పోస్టులు పెడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, తాట తీస్తామని ఆయన హెచ్చరించారు.జగన్ రాజ కీయ వేధింపులకు సాక్షాత్తు చంద్రబాబు నాయు డు సహా అచ్చెన్నాయుడు,రఘురామ కృష్ణం రాజు, కొల్లు రవీంద్ర తదితరులు అనేక మంది ప్రత్యక్ష సాక్షులని వివరించారు.

# అభివృద్ధి పథంలో మధురవాడ.





- జీ.వీ.ఎం.సీ (మధురవాడ) జోన్-2 పరిధి 5 వ వార్డులో
- 10 కోట్ల20లక్షల అంచనా వ్యయంతో పలు అభి వృద్ధి పనులకు శంకుస్థాపన
- భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు.
- శాసనసభ్యులు గంటా కు కృతజ్ఞతలు తెలిపిన 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.

**భీమిలి, పెన్ పవర్, నవంబర్ 08** :జీ.వీ.ఎం.సీ జోన్-2 పరిధిలో గల 5వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు,5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలతలు శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు,అయోధ్యనగర్ లో సచివాలయం నెం.70నుండి ముత్యాలమ్మ గుడి వరకు,గ్లోబ్ స్కూల్ నుండి మల్లయ్యపాలెం వరకు తారురోడ్డు. బృందావన్ కాలనీ పార్క్ అభివృద్ధి చేయు నిమిత్తం.బొట్టవానిపాలెంలో సామాజిక భవనం నిర్మాణం, అయ్యప్పనగర్, చాకలిపేట,గాంధీనగర్,గణేష్ నగర్, వికలాంగులకాలనీ,డ్రైవర్సాలనీ,శివశక్తినగర్,కార్పెంటర్స్ కాలనీలలో సి.సిరోడ్డులు.కాలువలు, స్వతం త్రనగర్ లో పార్క్ అభివృద్ధి చేయు నిమిత్తం. సాయిరాం కాలనీ,బోయపాలెం కాలనీ, పరదేశి పాలెం,మారికవలస గ్రామంలో సి.సి రోడ్డులు, కాలువలు, బోరవానిపాలెం,శ్రీనివాసనగర్ లలో పార్కులు,వికలాంగుల కాలనీ,డ్రైవర్స్ కాలనీ, కార్పెంటర్స్ కాలనీలలో వాటర్ సప్లై పైప్ లైన్స్ అభివృద్ధి చేయు నిమిత్తం శంకుస్థాపన లునిర్వ హించారు.5వ వార్డు పరిధి సాయిరాం కాలనీ, బొట్టవానిపాలెం,నగరంపాలెం,లో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పర్యటి స్తూ శంకుస్థాపనలు నిర్వహించారు.అనంతరం భీమిలి ఎమ్మెల్యే గంటా.మాట్లాడుతూ..ప్రతి వార్డులలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, సి.సి.రోడ్లు,డ్రైనేజ్లు, త్రాగునీరు,విద్యుత్ దీపా లు, పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం కార్పొరే టర్ మొల్లి హేమలత మాట్లాడుతూ,వార్డులో మౌలిక వసతుల కల్పనకు సహకరించిన గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞ తలు తెలిపారు.ఆయన సహకారంతో జీ.వీ. ఎం.సీ కౌన్సిల్ సమావేశాల్లో ఐదవ వార్డ్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లానని తద్వారా 10కోట్ల20లక్షల అంచనా వ్యయంతో పలుఅభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపనలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పీ సింహాచలం, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరా వు,రాష్ట్ర టిడిపి నాయకులు పిల్లా వెంకట్రావు, టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాంద్రాశి అప్పలరాజు, బోయి శ్రీను,భీమిలి నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డు టిడిపి, జనసేన అధ్యక్షులు పిల్లా నరసింగరావు, నాగోతి వెంకట సత్యనారాయణ, దేవర శివ,ఈగల రవికుమార్,బోయ రమాదేవి, ఆవాలనీలయ్య,బొడ్డేపల్లి రంగారావు,వైకుంఠ రావు, కర్మోజి గోవిందరావు, రోనంకె నారాయణరావు,దుర్గారావు, మన్మథరావు, పాపారావు, జగన్నాథం,మహిళా నాయకురాలు సరస్వతి,అనిత,సునీత,నాగోతి అనిత, దేవి,ఆదిలక్ష్మి, గీత,నాగోతి అప్పలరాజు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం విశేష కృషి ఐదవ వార్డ్ లో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని జరిగిన అన్ని కౌన్సిల్ సమావేశాల్లలో కమిషనర్, మేయ ర్ ల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చాలా పోరాటం చేశానని కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టిడిపి కార్పొరేటర్ ననే వివక్ష చూపి త్రాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించలేదని అయి నను గట్టిగా పోరాటం చేస్తే అయ్యప్ప నగర్ నుండి శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వరకు మరియు శారద నగర్ లో సుమారు కోటి 15 లక్షలు వ్యయం తో పైపులైన్లు వేయడం జరిగిందని, మిగిలిన స్వయంకృషి నగర్ నుండి కార్పెంటర్ కాలనీ వరకు వేయవలసిన పైప్ లైన్ ఫైళ్లను చాలా సార్లు కావాలనే రిజెక్ట్ చేసేవారని, అయినను నా పోరాటం ఆపలేదని భగవంతుని దయతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చొరవుతో ఐదో వార్డులో త్రాగునీటి సమస్య పరిష్కారానికి శుక్రవారం సుమారు 4 కోట్ల వ్య యంతో శంకుస్థాపన చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## భాగా పండిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించాలి





- కాఫి మార్కెటింగ్ పై రైతులకు అవగాహన సదస్సు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 08.** మండలంలో గల పెదగూడ, బంగారుమెట్ట, కించాయిపుట్టు, పంచాయతీల పరిధిలో గల పనస, కుజబంగి, దారపల్లి గ్రామాలలో కాఫీ మార్కెటింగ్ పై కాఫీ రైతులకు లైజెన్ వర్కర్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో రైతులను ఉద్దేశించి కాఫీ అనుసంధాన కార్యకర్తలు నర్సింగ్, హరికృష్ణ మాట్లాడుతూ.. బాగా పండిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి విక్రయించాలన్నారు. పక్వానికి వచ్చిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి పార్చ్ మెంట్ చేసీ పది నుంచి పన్నెండు రోజులు సిమెంట్ కల్లంలో ఆరబెట్టుకొని గిరిజన సహకార సంస్థలో విక్రయించాలని రైతులకు సూచించారు. ఇంటి పరిసరాల్లోని మట్టినేలలో గాని పశువులశాల పక్కన గాని, పేడ నీళ్లు చల్లిన ప్రదేశంలో గాని కాఫీపండ్లను ఆరబెట్టకూడదని దీనివల్ల నాణ్యత తగ్గుతుందన్నారు. కాఫీ పళ్ళు 44, అరేబికా పార్చిమెంట్ కాఫీ 285, చెర్రీ కాఫీ 150 రూపాయలతో ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తుందన్నారు. దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని, జీసిసిలోనే కాఫీ విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి సిబ్బంది హనుమంతరావు, కొండలరావు, రామూర్తి, కాఫి లైజన్ వర్కర్స్ తిరుపతి, చందు, ఈశ్వరరావు, శంకర్రావు, లైకోన్, రామచందర్, యుగంధర్, జగ్నదంతో పాటు ఆయా గ్రామాల కాఫీ రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందాలంటే... బ్యాంక్ అకౌంట్ కి "ఆధార్" అనుసంధానం తప్పనిసరి...!

మారుమూల పలక జీడి లో సచివాలయ సిబ్బంది గిరిజనులకు అవగాహన.



**కొయ్యూరు పెన్ పవర్ నవంబర్ 8:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే బ్యాంక్ ఎకౌంట్లకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా అవ్వాలి. మండలంలోని అతి మారుమూల పంచాయితీ యు చీడిపాలెం పంచాయతీ పరిధిలో గల పలకజీడి గ్రామంలో ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం గిరిజనులతో సచివాలయ సిబ్బంది సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది గిరిజనులతో మాట్లాడుతూ ఎన్పీసీఎల్ ఇనాక్టివ్ ఉన్న బ్యాంక్ అకౌంట్స్ ని ఆధార్ కార్డుతో బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేసుకోవాలని గ్రామ సచివాల సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభం మహిళా పోలీస్ జ్యోతి వెటర్నరీ అసిస్టెంట్ బ్యాంకు ఖాతాదారులకు వివరించడం జరిగింది. రాబోయే కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాలు మీకు సక్రమంగా ఉండాలంటే బ్యాంక్ అనుసంధానం తప్పనిసరి అని ఖాతాదారులకు సచివాలయ సిబ్బంది తెలియజేశారు

# ప్రభుత్వానికి ధన్యవాదములు





**విశాఖ పశ్చిమం, పెన్ పవర్ నవంబర్ 08:** శారదా పీఠం కి గత ప్రభుత్వం అడ్డగోలుగా కేటాయించిన భూములు ప్రభుత్వం స్వాదీనం చేసుకోవడం సంతోషం రాష్ట్రంలో ఇలాంటి అక్రమ భూ కేటాయింపులు అన్ని రద్దు చేయాలని విదస%శీ% కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేసారు...

శారదా పీఠం భూములు ప్రభుత్వం స్వాదీనం చేసుకునీ అధికారులు బోర్డులు పెట్టిన నేపథ్యంలో విదస%శీ% ప్రతినిధులు మరోసారి ఈ భూములను పరిశీలించింది ...


ఈ సందర్భగా పత్రికా ప్రతినిధుల తో వెంకట రావు మాట్లాడుతూ విదస%శీ% పోరాటానికి స్పందించిన ప్రభుత్వం పరాదీనం అయిన 225 కోట్ల రూపాయల ప్రజా ఆస్తిని కాపాడిందని కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ మంచి నిర్ణయ%శీ% పట్ల ముఖ్య మంత్రి కి విదసం ధన్యవాదాలు తెలుపుతుందన్నారు ... వందల కోట్లు విలువైన ఈ భూములేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వేల కొట్లు విలువైన ప్రభుత్వ భూములు , అసైన్డ్ భూములు, దళితుల భూములు , ఇతర ప్రైవేటు భూములు వైసీపీ పెద్దలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డదారిలో నొక్కేసారని వాటినీ ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు...

సరస్వతీ పవర్ భూముల్లో అసైన్డ్ భూములు ఉన్నాయని ఉప ముఖ్య మంత్రి ప్రకటన ఆధారంగా సర్వేచేసి అటవీ, అసైన్డ్ భూములు వెనక్కి తీసుకోవాలని , విశాఖలో సర్వే నంబర్ / టీ ఎస్ నంబర్ 1196, 1197, 1028 లో గల దసపల్ల భూములను తిరిగి 22%ఖ% జాబితాలో పెట్టే చర్యలను కూడా ప్రభుత్వ%శీ% వేగవంతం చేయాలి కోరారు... అలాగే ఇన్సైడ్ ట్రేడింగ్ లో అక్రమార్కుల చేతుల్లో ఇరుక్కున్న దళితుల ఫ్రీ హోల్డ్ భూములకు విముక్తి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు...

ఈ కార్యక్రమంలో జాజి ఓంకార్, బులా భాస్కర రావు, గుడాల ఈశ్వర రావు, మూర మహేశ్ తదితరులు పాల్గొన్నారు.




## నవంబర్ 26న కలెక్టరేట్ లో మహాధర్నా జయప్రదంచేయండి.-సిఐటియు



**అరకులోయ పెన్ పవర్ 8:** నవంబరు 26వ తేదీన అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కలెక్టర్ ఆఫీస్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటంగా నిరసనగా పెద్ద ఎత్తున ప్రదర్శన మహా ధర్నా జయప్రదం చేయాలని. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు అరకులోయలో శుక్రవారం గిరిజన సంఘం కార్యాలయంలో భవన నిర్మాణ రంగం పెయింటర్స్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్మికులకు అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్దించాలని, కనీస వేతనం 26000 కార్మికులకు చెల్లించాలని, గిరిజన రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని హాయ్ అన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 3 పునర్దించాలని ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించరాదని తదితర డిమాండ్లతో ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ మహా ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు గిరిజన రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సముద్రం అధ్యయనం పై ప్రత్యేకంగా కోర్సు

**ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్ నాయుడు గణబాబు**






**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 08.** :జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం సింధియా జంక్షన్ సమీపంలో గల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీ టైం అండ్ బిల్డింగ్ ఇన్స్టిట్యూట్ లో శుక్రవారం జరిగిన ఏ హై ఎండ్ స్కిల్ డెవలప్మెంట్ ఫ్యాకల్టీ కార్యక్రమంలో శుక్రవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నా రు, గణబాబు మాట్లాడుతూ సము ద్రం అధ్యయనం పై ప్రత్యేకంగా కోర్సును ప్రవేశ పెట్టడం ఆ విద్య పై అవగాహన కల్పించడం అభి నందనీయమని అన్నారు. స్కిల్ డెవలప్మెం ట్ కోర్సులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ శిక్షణకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు వివిధ ప్రాంతాలకు చెందిన సైకిల్ పాల్గొన్నారు.

## సుజనకోట గంగమ్మతల్లి గర్భగుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 08:**ముంచంగిపుట్టు మండలంలో గల పాతసుజనకోట పంచాయతీ కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి దేవాలయ గర్భగుడి శంకుస్థాపన కార్యక్రమం అశేష భక్తుల మధ్య అంగరంగ వైభవంగా పూజ కార్యక్రమం నిర్వహించరు. గర్భగుడి ఆలయ నిర్మాణశంకుస్థాపనకు గ్రామస్తులు భక్తులు వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు సుజనకోట ఉద్యోగస్తులు హాజరై శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గర్భగుడి నుండి శ్రీ శ్రీ గంగమ్మ తల్లి పోతురాజు విగ్రహ ప్రతిమలు తీసుకొని వెళ్లి దేవాలయంలో ప్రతిష్ట చేసి ప్రతి ఏడాది ఫిబ్రవరి మార్చినెల లో అమ్మవారి పండుగఘనంగా నిర్వహిస్తున్నామని వారు అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్య లు కలగకుండఉండాలని గర్భగుడి ఆలయం నిర్మాణం చేపట్టాలని సుజనకోట గ్రామ ఉద్యోగులు ఆలోచన చేసి ఆర్థిక సహాయం అందజేయడంతో నిర్మాణ పనులు చురుగ్గా సాగించేందుకు గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నారు. గర్భగుడి ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి పాల్గొన్న జిల్లా చైర్పర్సన్ అరబీరు సుభద్ర గ్రామస్తులతో మాట్లాడుతూ గర్భగుడి ఆలయ నిర్మాణానికి ఎటువంటి ఆర్థిక సహాయం కావాలన్నా తనకు నేరుగా సంపాదించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు రాజకీయ నాయకులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# కాపులుప్పాడు డంపింగ్ యార్డ్,



● బయోగ్యాస్ ప్లాంట్ ను పరిశీలించిన జీ.వీ.ఎం.సీ కమిషనర్.



**విశాఖ తూర్పు, పెన్ పవర్, నవంబర్ 8 :** మహావి విశాఖ నగరపాలక సంస్థ జోన్-2 పరిధిలో గల కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న బయో %జచీ+% ప్లాంట్ ను మరింత అభివృద్ధి పరచాలని, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు క్లాప్ వాహనాల ద్వారా తరలించిన వ్యర్థాల కొరకు కొరకు ఒక ప్రత్యేక మైన ర్యాంపును ఏర్పాటు చేయాలని ఇంజనీ రింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఆదేశించారు. శు క్రవారం ఆయన కాపులుప్పాడ బయో సి.ఎన్.జి.ప్లాంట్ ను, డంపింగ్ యార్డ్ ను అధికారులతో కలిసి పరిశీలించారు.కమిషనర్ ముందుగా కాపుల ప్పాడ డంపింగ్ యార్డ్ ప్రాంతంలోనున్న బయో సి.ఎన్.జి.ప్లాంట్ ను సందర్శించి బయోగ్యాస్ ఉత్పత్తి, తయారీ ప్రక్రియ తదితర అంశాలపై వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ ప్రైవేట్ లిమి టెడ్ నిర్వాహకులు కె.ఎస్.రాజాను ఆరా తీశారు. బయో సిఎన్జి ప్లాంట్ ఇన్స్టాల్డ్ కెపాసిటీ ఒక రోజుకు 1000 కేజీల ఉత్పత్తి కలిగి ఉన్నదని, 5 టన్నుల సాలిడ్ మెన్యూర్, 45 వేల లీటర్ల లిక్విడ్ మెన్యూర్, 30 టన్నుల బయో సి.ఎన్.జి. ఒక రోజు కు తయారవుతుం దని, 50 వేల లీటర్ల ఆర్గానిక్ స్లర్రీ విడుదలవు తుందని కమిషనర్ కు నిర్వాహకులు వివరించా రు. విడుదలైన ఆర్గానిక్ స్లర్రి నుండి పునర్వి నియోగ ప్రక్రియను జరపాలని, అలాగే ప్లాంట్ కు రోజు చేరుతున్న వ్యర్థాలను ప్లాంట్ ప్రవేశ ప్రాం తంలో పడవేయకుండా వాటికోసం ప్రత్యేకంగా ఒక పిట్ మాదిరిగా లీచట్ ను ఏర్పాటు చేసుకో వాలని, ఒక వారం రోజుల్లోగా ఈ బయో సి ఎన్ జి ప్లాంట్ మరింత అభివృద్ధికి ప్రణాళికను చేపట్టి నివేదికను సమర్పించాలని నిర్వాహకు లకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఆ సమీపంలో ఉన్న కంపోస్టు తయారీ పిట్స్ ను సందర్శించి తయారైన ఎరువును పరిశీలించా రు. ఇకపై కంపోస్టు తయారీ కోసం వచ్చిన తడి వ్యర్థాలను బయోగ్యాస్ ప్లాంట్ కు తరలించా లని సహాయ వైద్యాధికారి డాక్టర్ కిషోర్ కుమార్ ను కమిషనర్ ఆదేశించారు.అనంతరం కాపుల ప్పాడలో డంపింగ్ యార్డ్ నందు క్లాప్ వాహ నాల ద్వారా తరలిస్తున్న వ్యర్థాలను పరిశీలించి అధిక మొత్తంలో వ్యర్థాలు ఎందుకు పేరుకుపో యి ఉన్నాయని సహాయ వైద్యాధికారిని ఆరా తీశారు. వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పు డు వ్యర్థాలను జిందాల్ ప్లాంట్ కు తరలించేం దుకు వీలుగా వెంటనే ఒక ర్యాంపును నిర్మించా లన్నారు. అక్కడ ఉన్న రాగ్ పిక్కర్ల ను గమనిం చి చేతులకు బ్లౌజులు, కాళ్లకు బూట్లు తప్పనిస రిగా తొడుక్కోవాలని వారికి కమిషనర్ సూచిం చారు. రాక్ పిక్కర్ల కొరకు ప్రత్యేకంగా ఒక మెటీ రియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. ఆ ప్రాంతంలో బయో మైనింగ్ ప్రదేశాన్ని పరిశీలించి వాటికి ప్రత్యేకంగా ఫోటోలు తీసి, ఆ ప్రాంత విస్తీర్ణం తదితర వివరా లతో నివేదికను సమర్పించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామకృష్ణకు కమిషనర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ పి సింహాచలం, అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ , శాని టరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నా రు.

## "సరియపల్లి"గ్రామానికి తప్పని నీటి కష్టాలు..

- పేరుకే ఇంటింటి కులాయిలు
- నీటి కోసం తప్పని కాలినడక కష్టాలు
- మీకు మా ఓటు తప్ప మా సమస్యలు పట్టవా
- పట్టించుకోని పంచాయతీ అధికారులు ,నాయకులు





**అనంతగిరి, పెన్ పవర్, నవంబర్ 08 :** పంచాయతీలకు పల్లెటూర్లు పట్టు కొమ్ములుగా భావిస్తారు కానీ ఈ బీంపోలు పంచాయతీ సరియపల్లి గ్రామానికి మాత్రం వర్తించదేమోనని విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు వివారాల్లోకెళ్తే.... అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బీంపోలు పంచాయితీ సరియపల్లి గ్రామంలో పేరుకే ఇంటి ఇంటికి కులాయిలు, మంచి నీటి కోసం గిరిజన మహిళలు కాలినడకన అర కిలోమీటర్ దూరం వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందంటే ఆ పంచాయతీలో ఉన్న అధికారులు , నాయకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో పరిస్థితి అర్థమవుతుంది రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్తున్నా ఈ సరియపల్లి గ్రామంలో సుమారు ఆరు నెలలు నుండి కుళాయిలు మరమ్మత్తుల గురై పాడైపోగా పట్టించుకునే వారే కరవయ్యారు. కానీ ఎన్నికల సమయంలో మీ గ్రామానికి రోడ్లు వేస్తాం, మంచినీరు సౌకర్యం కల్పిస్తాం అంటూ ప్రసారాలు చేసుకుంటూ ఓట్లు కోసం వచ్చే నాయకుల జాడ ఇలాంటి పరిస్థితుల్లో కనిపించదు పంచాయతీ నాయకులకు,అధికారులకు పలుమార్లు కులాయి మరమ్మత్తులు చేయమని తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడంతో
మా గ్రామానికి అర కిలోమీటర్ దూరంలో ఉన్న గోస్తని నది లోకి కాలినడకన వెళ్లి చలమా నీటిని తెచ్చుకొని త్రాగుతున్నామని ఈ కలుషిత నీరు త్రాగడం వలన మా గిరిజన ప్రజలకు అనేకమైన రోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిసినప్పటికీ తప్పని పరిస్థితిలో ఈ నీటిని త్రాగుచున్నామని గ్రామం లో చాలామంది అనారోగ్యంతో బాధ పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు . ఇకనైనా మా గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరిస్తారని లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని సరియాపల్లి గ్రామస్తులు తెలిపారు.

## భవన నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయండి.

**చింతపల్లిలో ఇస్లామిక్ కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జమాతే ఇస్లాం రాష్ట్ర అధ్యక్షుడు రఫీక్.**



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 08 :-** ముస్లిం మహిళలు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించుకునేందుకు చింతపల్లిలో ఇస్లామిక్ కేంద్రం కోసం ప్రత్యేక భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు ముహమ్మద్ రఫీక్ విచ్చేసి స్థానిక ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం పిల్లలు ఖురాన్ శిక్షణ, నమాజ్ ఆచరణ, మహిళలు నమాజులు ఆచరించేందుకు ఈ భవన నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అదే క్రమంలో ముస్లింలు శు భకార్యాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇస్లామిక్ కేంద్ర భవనం ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్, ముస్లిం కమిటీ సభ్యులు, జమాతే ఇస్లాం కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అమ్మవారి దారకొండ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని వినతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం అమ్మవారి దారకొండ గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపీటీసీ అంపురంగి బుజ్జి బాబు తో కలిసి గ్రామస్తులు శుక్రవారం పాడేరు వెళ్లి మీకోసం కార్యక్రమంలో పాల్గొని గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐటిడిఏ పిఓ కు వినతి పత్రం అందించారు. వినతి పత్రంలో ప్రధానంగా గ్రామపంచాయతీ అతి చిన్నది కావటంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, పంచాయతీలో ముఖ్యంగా పాఠశాల, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుని స్థానంలో ఉపాధ్యాయుని నియామకం, చెక్ డ్యాములు, రోడ్లు బ్రిడ్జిల కొరకు వినతి పత్రంలో కోరారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అమ్మవారి దారకొండ పంచాయతీ నుండి సుమారు 26 మంది వెళ్లి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు, పెద్దలు రామారావు చంటిబాబు ఆనందరావు మల్లేశ్వరరావు బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఒరవడికి శ్రీకారం






- పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్
- నగర పోలీసు కమీషనర్ డా.శంఖ బ్రాత బాగ్చి,

**క్రైమ్ బ్యూరో రిపోర్టర్, పెన్ పవర్, విశాఖప ట్నం నవంబర్ 08 :** ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నందు మొట్టమొదటి సారిగా సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధా న్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖ బ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్. విశాఖ కమిషనరేట్ నందు కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ పదో న్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజే యు కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే,నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన 03 సివిల్ కానిస్టేబుళ్ళు హెడ్ కానిస్టేబుళ్ళుగా, 02 ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుళ్ళు ఆర్మడ్ రిజ ర్వ్ హెడ్ కానిస్టేబుళ్ళుగా,02 హెడ్ కానిస్టేబు ళ్ళు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ల గా, 01 ఆర్మడ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ ఆర్మడ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందడం జరిగినది.
సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సి పి పోలీసు శాఖ నందు పదోన్నతి పొందిన సదరు ఎనిమిది మంది సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు కమిషనర్ సమావేశమందిరం కు ఆహ్వానించి , నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను స్వయముగా అందజేశారు.

